జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 23 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 288 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:32 AM , సూర్యాస్తమయం : 05:56 PM. దిన ఆనందాది యోగము : ముద్గర యోగము , ఫలితము: కలహములు , దుష్ట శకునములు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## భారత్, న్యూజిలాండ్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్యం

**ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం**

న్యూఢిల్లీ,డిసెంబర్22(ప్రజాజ్యోతి): భారత్, న్యూజిలాండ్‌లు ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. భారత్-న్యూజిలాండ్‌ల మధ్య సమగ్ర స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం జరిగిన చర్చలు విజయవంతంగా

మిగతా1 2లో..

## భగ్గుమన్న బంగారం వెండి ధరలు

**అడ్డూ అదుపు లేకుండా పెరుగుదల**

న్యూఢిల్లీ,డిసెంబర్ 25(ప్రజాజ్యోతి): వెండి, బంగారం ధరలు మళ్లీ జోరందుకున్నాయి. వెండి ధరల గురించి చెప్పనక్కరలేదు.. తారాస్థాయిలో రేటు పలుకుతోంది.

మిగతా 2లో..

# కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు



- మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపండి
- రూ. లక్షల కోట్లు అప్పులు చేసి ఎదురుదాడా?
- పాలమూరు -రంగారెడ్డిని ఎందుకు పండపెట్టారు
- ఇవన్‌ఈన చేసినందుకు సిగ్గుతో తలదించుకోవాలి
- పెద్దపల్లి జిల్లాలో కూలిన చెక్‌డ్యాంలు పరిశీలన
- కేసీఆర్ తీరుపై తీవ్ర పదజాలంతో ఉత్తమ్ విమర్శలు
- రాయలసీమను రతనాల సమీా చేస్తానని అనలేదా?
- నీటి హక్కులపై దోబూచిలాడిందే కేసీఆర్
- కేసీఆర్‌పై మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు

పెద్దపల్లి,డిసెంబర్ 22(ప్రజాజ్యోతి): కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ. లక్షల కోట్లు అప్పులు చేసిన వారు ఇప్పుడు మళ్లీ రంకెలు వేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. బీఆర్‌ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్‌ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు. పాలమూరు, ఎస్‌ఎల్‌బీసీని బీఆర్‌ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.5 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే పాలమూరు ప్రజలకు అన్యాయం చేశారని ఉత్తమ్ విమర్శించారు. ఈ మేరకు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం

మిగతా 2లో..

# రేవంత్ రెడ్డికి నీతి, జాతి లేదు

కేసీఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే..

- రేవంత్ స్ట్రీట్‌రౌడీలా మాట్లాడారు
- ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అపసోపాలు
- హామీలపై మాయ మాటలు చెబితే ఎలా
- ఉత్తమ్‌కు విషయ పరిజ్ఞానం లేదు
- మండిపడ్డ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు



హైదరాబాద్,డిసెంబరు 22(ప్రజాజ్యోతి): రేవంత్ రెడ్డికి నీతి జాతి లేదని, ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో కూడా తెలియనది, రేవంత్ రెడ్డి... రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీ మాదిరి మాట్లాడారని విమర్శించారు. త్యాగాల చరిత్ర తమది అని.. వెన్నుపోటుకు మారు పేరు రేవంత్ రెడ్డి అని కామెంట్స్ చేశారు. సంకుచిత, మరగుజ్జు మనస్తత్వంతో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను తెలంగాణ ద్రోహిగా కేసీఆర్ ప్రజల ముందు నిలబెట్టారని అన్నారు. కేసీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తే.. సీఎం, నీళ్ళ మంత్రికి ఎందుకంత నొప్పి అని నిలదీశారు. ఎవరి ఒత్తిడితో నీటి వాటాను తగ్గించుకున్నారని ప్రశ్నించారు. 45 టీఎంసీలకు.. మంత్రి ఉత్తమ్ స్వయంగా తన దస్తూరితో కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఉత్తర కుమారుడిలా మిగిలిపోయారని

మిగతా 12లో..

# గ్లోబల్ సమ్మిట్‌తో పెరిగిన ప్రతిష్ట

- అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు ఇమేజ్
- సమ్మిట్ ద్వారా 5లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు
- ఎంఓయూలపై కేసీఆర్ చులకనగా మాట్లాడితే ఎలా
- మీ హయాంలో ఎంవోయూలపై పెట్టుబడులే లేవు
- కేసీఆర్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,డిసెంబర్22(ప్రజాజ్యోతి): తెలంగాణ వేదికగా జరిగిన గ్లోబల్ సమ్మిట్ అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్టను పెంచిందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు ఇప్పుడు తెలంగాణ వైపు ఆసక్తిగా చూస్తున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సమ్మిట్ విజయంపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రానికి పెట్టుబడులు, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం కేసీఆర్‌కు ఇష్టం లేనట్లు ఆయన మాటలు ఉన్నాయని మంత్రి మండిపడ్డారు. ఈ సమ్మిట్ ద్వారా 5 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులకు సంబంధించి ఎంఓయూలు జరిగాయని, వీటిని కేసీఆర్ చాలా తేలికగా మాట్లాడటం తగదని శ్రీధర్ బాబు అన్నారు. 'కేసీఆర్ హయాంలోనూ అనేక ఒప్పందాలు జరిగాయి, కానీ అన్నీ కార్యరూపం దాల్చలేదు. మేము వాటి గురించి ఎప్పుడూ రచ్చ చేయలేదు. ఇప్పుడు మేము కుదుర్చుకున్న ప్రతి ఒప్పందాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు పక్కాగా ఫాలో-అప్ చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా 1.40 లక్షల మందికి ప్రత్యక్షంగా, మరో 2 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ త్వరలోనే ప్రపంచానికే 'జీసీసీ క్యాపిటల్' కాబోతోందని మంత్రి ప్రకటించారు.

మిగతా 2లో..




## జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజన

**జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు**

హైదరాబాద్,డిసెంబరు 22(ప్రజాజ్యోతి): జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం.. ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జీహెచ్‌ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిని సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది.

మిగతా 2లో..

## విద్యుత్ ఉద్యోగులకు 17.651 శాతం డీఏ

హైదరాబాద్,డిసెంబరు 22(ప్రజాజ్యోతి): విద్యుత్ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. 17.651 శాతం డీఏను ఖరారు చేసింది. 2025 , జూలై 1వ తేదీ నుంచి ఈ డీఏ అమలు కానుంది. డీఏ పెంపు ప్రతిపాదనలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆమోదం తెలిపారు. ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ పరిధిలోని ఉద్యోగులందరికీ డీఏ వర్తిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల మొత్తం 71,387 మంది ఉద్యోగులు, ఆర్టిజన్లు,

మిగతా 12లో..

# తెలంగాణ పంచాయితీలు దేశానికి ఆదర్శం

ఆ ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దే

నెమ్మికల్ గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారం

కార్యక్రమంలో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి వ్యాఖ్య



సూర్యాపేట,డిసెంబర్ 25(ప్రజాజ్యోతి): తెలంగాణ గ్రామపంచాయతీలు యావత్ దేశానికే ఆదర్శమని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. ఆ ఘనత ముమ్మాటికీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని అన్నారు. గత ఉమ్మడి పాలనలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని గ్రామాలు.. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్ని గ్రామాల రూపురేఖలు మార్చుకున్నామని గుర్తుచేశారు. సూర్యాపేట నియోజకవర్గం లోని ఆత్మకూర్ (ఎస్) మండలం నెమ్మికల్ గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారం వేడుకకు జగదీశ్‌రెడ్డి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లను సత్కరించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో పదేండ్లు ఎనలేని అభివృద్ధి సాధించుకున్నామని తెలిపారు. దేశంలోనే అభివృద్ధి చెందిన

మిగతా 12లో..

# వీసా ప్రక్రియ విశ్వసనీయత పెంచే యత్నం

- సోషల్ మీడియా వెట్టింగ్‌పై యూఎస్ వివరణ
- వీసా దుర్వినియోగం అరికట్టడానకే అని వెల్లడి




న్యూఢిల్లీ,డిసెంబర్22(ప్రజాజ్యోతి): అమెరికా దౌత్య కార్యాలయం హెచ్-1, హెచ్-4 వీసా దరఖాస్తుదారుల కోసం గ్లోబల్ అలర్ట్ జారీ చేసింది. డిసెంబర్ 15 నుంచి 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్' వీసా స్క్రీనింగ్‌లో భాగంగా దరఖాస్తుదారుల ఆన్‌లైన్ ప్రెజెన్స్ అంటే సోషల్ మీడియా, డిజిటల్ యాక్టివిటీ సమీక్ష పరిధిని విస్తరించినట్లు వెల్లడించింది. ఈ కొత్త విధానం అన్ని దేశాలకు చెందిన దరఖాస్తుదారులకు వర్తించనుంది. ఈ చర్య వీసా కార్యక్రమం దుర్వినియోగాన్ని అరికట్టడం కోసమేనని అమెరికా దౌత్య కార్యాలయం స్పష్టం చేసింది. ఫేక్ జాబ్ ఆఫర్లు, తప్పుడు సమాచారం, మధ్యవర్తుల పాత్ర వంటి అక్రమాలను నియంత్రించడం ద్వారా అమెరికా సంస్థలు నిజమైన, అర్హత కలిగిన తాత్కాలిక విదేశీ ఉద్యోగులను నియమించుకునేలా చేయడమే లక్ష్యమని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా ఎంబసీలు, కాన్సులేట్లు వీసా దరఖాస్తులను

మిగతా 12లో..

## నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ సవాల్

**ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టులో పిటిషన్**

**సోనియా, రాహుల్‌కు నోటీసులు.. మార్చి12కు విచారణ వాయిదా**

న్యూఢిల్లీ,డిసెంబరు 22(ప్రజాజ్యోతి): నేషనల్ హెరాల్డ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈడీ ఛార్జిషీటుపై ట్రయిల్ కోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను దర్యాప్తు సంస్థ హైకోర్టులో సోమవారంనాడు సవాలు చేసింది. దీంతో కేసులో నిందితులైన కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ

మిగతా 12లో..

# సంపాదకీయం

## సవాళ్లు ఎవరి ప్రయోజనాల కోసం !

రాష్ట్రం విభజన జరిగి 12 ఏళ్ల కావస్తోంది. అంటే పుష్కరకాలం గడిచింది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో సాధించింది సున్నా. ఓ రకంగా చెప్పాలంటే విభజన వల్ల రాజకీయ పార్టీలు, కొందరు నేతలు బాగుపడ్డారు తప్ప ప్రజలు ఏ విషయంలోనూ బాగుపడలేదు. వారికి ఎలాంటి ఉపయోగం కలగలేదు. అయినా రాష్ట్రాలను బాగు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ సవాళ్లు విసురుకుంటూ..జనాలను మోసం చేస్తున్నారు. అక్కడ చంద్రబాబు, జగన్ సవాళ్లు, ఇక్కడ కెసిఆర్ బృందం, రేవంత్ బృందం పరస్పర సవాళ్లతో కాలం గడుపుతున్నారు. తామంతా మంచే చేశామని, పాలన బ్రహ్మాండంగా చేసామని ఇరు రాష్ట్రాల సిఎంలు, సిఎంలుగా పనిచేసిన వారు చెప్పుకుంటున్నారు. మధ్యలో రాండి చర్చిద్దాం..అంటూ సవాళ్లు విసురుకుంటున్నారు. ఉచిత పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించడం తప్ప వీరు చేసిన పాలనలో గొప్పతనం ఏదీ లేదు. పైగా రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుపోయాయి. ఉమ్మడి ఎపికన్నా విడిపోయాక రెండు తెలుగు రాష్ట్రాలు దగపడ్డాయి. ఇకపోతే తాజాగా కెసిఆర్ మరోమారు మీడియా ముందుకు రావడం, నదీజలాలపై మాట్లాడడం, సర్కార్‌కు సవాల్ విసరడంతో ఇప్పుడు మరోమారు తెలంగాణలో సవాళ్ల పర్వ నడుస్తోంది. కృష్ణా జలాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పదేళ్ల పాలనలోనే తెలంగాణకు ఎక్కువ అన్యాయం జరిగిందన్న కాంగ్రెస్ ప్రభుత్వ వాదనగా ఉంది.. కృష్ణా జలాల్లో ఏపీకి 511 టీఎంసీలు (64 శాతం),తెలంగాణకు 299 టీఎంసీలు (36 శాతం) చాలని సంతకం పెట్టింది కేసీఆరే అని, ఆ సంతకంతో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలకు మరణ శాసనం రాసిందీ ఆయనే అని రేవంత్ సర్కార్ విమర్శిస్తోంది. ఆ పాపానికి ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. ఉమ్మడి రాష్ట్రం కంటే కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్లలోనే తెలంగాణకు నీటి విషయంలో ఎక్కువ నష్టం జరిగింది. కాంగ్రెస్ హయాంలో ప్రారంభ మైన భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి, డిండి, ఎస్ఎల్‌బీసీ, సీతారామసాగర్, కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకం... ఇలా కృష్ణా నదిపై ఉన్న ఒక్క ప్రాజెక్టును కూడా పదేళ్లలో పూర్తిచేయలేకపోయారని విమర్శలు అందుకున్నారు. అసలు కృష్ణా, గోదావరి జలాల విషయంలో ఇప్పటివరకు ఎప్పుడేం జరిగింది? ఎవరేం చేశారు? అని చర్చించేందుకు జనవరి రెండో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు పెడతామని, కేసీఆర్ రావాలి. చర్చలో పాల్గొనాలి. ఒకరోజు కృష్ణా జలాల మీద, మరో రోజు గోదావరి జలాలపై చర్చిద్దాం అని కూడా కరేవంత్ అంటున్నారు. తెలంగాణకు ద్రోహం చేసిందే కేసీఆర్ అని... అసెంబ్లీకి వస్తే ఆ ద్రోహిని నిలదీస్తామని కూడా సవాల్ విసిరారు. అంతేగాకుండా కేసీఆర్ క్రియాశీల రాజకీయాల్లో లేరని, సభకు వచ్చి చర్చిస్తేనే ఉన్నట్లని వ్యాఖ్యానించారు. రోడ్డు మీద కాదు... అసెంబ్లీలో నీళ్లు-నిజాలపై చర్చిద్దామని సూచించారు. ఇక కెసిఆర్ వ్యవహార శైలి మరోలా ఉంది. కృష్ణాజలాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దొంగాటను, రెండేండ్ల కాంగ్రెస్ పాలనా వైఫల్యాలను కేసీఆర్ ఏకరువు పెట్టారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల ప్రజల జీవన్మరణ సమస్య అన్నారు.ప్రజలను ఏమార్చినంత సులువుగా పాలన చేయడం చేతగాని విఫల నేత అని పరోక్షంగా రేవంత్‌పై విరుచుకుపడ్డారు. ఇంతకాలం నోరు తెరిస్తే చావు శకునాలు, నెత్తుటి కూతలు కూసిన బేతాళ మాటలను కేసీఆర్ తన ప్రసంగంలో ప్రస్తావించారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాలపై రెండేండ్ల నుంచి నేను మౌనం పాటించి చూసుకుంటూ వస్తున్నట్లు వెల్లడించారు. తప్పని పరిస్థితుల్లో ఇప్పుడు నేను బయలుదేరాను. ప్రజల మధ్యలో అటు కేంద్రాన్ని ఎక్స్‌పోజ్ చేస్తం. ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని కచ్చితంగా ఎండగడుతం. చాలా పెద్ద ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడుతం అని ప్రకటించారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో గ్రామగ్రామాన సభలు పెడుతం. ప్రజా ఉద్యమాలు చేస్తం. పెద్ద బహిరంగ సభలు పెడుతం. బహిరంగ సభలకు నేను స్వయంగా అటెండ్ అవుతున్నా. ప్రజాక్షేత్రంలో ఈ ప్రభుత్వ నిష్క్రియా పరత్వాన్ని ఎండగడుతం అని కేసీఆర్ ప్రకటించారు.మా హయాంలో ఈ రాష్ట్రం ఒక పద్ధతి ప్రకారం ముందుకు నడిచింది. సంక్షేమం, అభివృద్ధి, పారిశ్రామికం, ఐటీ రంగం, క్రైమ్ తగ్గింపు, లాండ్ అండ్ ఆర్డర్ నిర్వహణలో మంచి పద్ధతిలో ముందుకు పోయింది. ఇప్పుడు మానభంగాలు, నడి రోడ్డుపై హత్యలు జరుగుతున్నా అడిగే దిక్కులేదు. అప్పుడు పీస్ ఫుల్ స్టేట్ ఉండె.. ఇప్పుడవన్నీ మాయమై నయని అన్నారు. యూరియా సప్లయ్ చేసే తెలివి లేదా వీళ్లకు? మా గవర్నమెంట్ ఉన్నప్పుడు రైతులు ఆటోకు డబ్బులిచ్చి పది బస్తాలు తెచ్చియ్యి బాబూ అంటే.. తెచ్చి ఎకడో పొలంకాడ పడేస్తుండె. ఇవ్వాల రైతులు రోజుల తరబడి లైన్లలో చెప్పులు పెడుతున్నరు. రాష్ట్రం ఏర్పడక ముందు చెప్పుల లైన్లు ఉండె. బీఆర్ఎస్ ఉన్నన్ని రోజులు చెప్పుల లైన్లు మాయమైనయ్. కాంగ్రెస్ రాగానే మళ్లీ చెప్పుల లైన్లు స్టార్ట్ అయినయ్ అంటూ విమర్శలు సంధించారు. ఎంతసేపు రియల్ ఎస్టేట్ దందా తప్ప పాలమూరుకు రెండేండ్ల నుంచి రూపాయి పెట్టలేదు. తట్టెడు మట్టి తీయలేదు. వెనుక ఎవరి ఒత్తిడి ఉన్నది? ఎవరి ప్రయోజనాలు కోరుతున్నట్టు అని నిలదీసారు. 10 టీఎంసీలకు మా గవర్నమెంట్ ప్రాజెక్టు కోసం డీపీఆర్ పంపింది. ఇప్పుడేమో ఆ డీపీఆర్ తిప్పి పంపించిండ్రు.. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటం చేతకాకపోతే, రాష్ట్రానికి వస్తున్న నీళ్లను కూడా కాపాడే పరిస్థితి లేకపోతే.. ఇదేం దద్దమ్మ ప్రభుత్వం? కేంద్రం మొత్తం డీపీఆర్ పంపిస్తే ప్రాజెక్టుని ఆగం చేసే పరిస్థితి వస్తే.. వీళ్ల నుంచి సప్పుడులేదంటూ కెసిఆర్ తనదైన శైలిలో విరుచుకు పడ్డారు. మొత్తానికి ఇప్పుడు పరస్పర సవాళ్లు తప్ప పాలనపై ఎలాంటి సూచనలు లేవు. మధ్యలో ప్రజలు ఆగమవుతున్నారు. రాష్ట్రం అప్పులపాలు అవుతోంది. ఇదంతా నాయకత్వ లోపంగానే చూడాలి. ఇందులో గతంలో పాలించిన, ఇప్పుడు పాలిస్తున్న వారే బాధ్యులు. అప్పుల గురించి చర్చించాలి. నీటి వాటాలపైనా చర్చించాలి. అయితే మేధావుల సమక్షంలో అసెంబ్లీ బయట చర్చిస్తే మంచింది.

## జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన

మొదటిపేజీ తరువాయి..

ఎంసీహెచ్ఆర్‌డీలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమర్పించిన నివేదిక ఆధారంగా వార్డుల పునర్విభజన చేశామని ప్రభుత్వం చెబుతున్నా.. ఆ నివేదికను బయటపెట్టలేదని, అభ్యంతరాల స్వీకరణకు తగినంత గడువు ఇవ్వలేదని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. చట్టపరిధిలోనే డీలిమిటేషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది బుధవారమే కోర్టుకు వివరించారు. సమాచారం ఇప్పటికే వెబ్‌సైట్‌లో ఉంచామని, ఇప్పటివరకు అందిన 3,100 అభ్యంతరాలు పరిష్కరిస్తున్నామన్నారు.

# గ్లోబల్ సమ్మిట్‌తో పెరిగిన ప్రతిష్ట

మొదటిపేజీ తరువాయి..

గడిచిన ఏడాది కాలంలోనే 75 అంతర్జాతీయ స్థాయి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను రాష్ట్రానికి తీసుకువచ్చామని వెల్లడించారు. ఐటీ, ఏరోస్పేస్, వ్యాక్సిన్ తయారీ రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ప్రపంచానికి అవసరమైన మూడు వంతుల వ్యాక్సిన్లు ఇక్కడి నుంచే ఎగుమతి అవుతున్నాయని గుర్తుచేశారు. వ్యాపార సంస్కరణల అమలులో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ అవార్డు అందుకోవడం మా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. వరంగల్ టెక్స్‌టైల్ పార్క్ బీఆర్ఎస్ పేటెంట్ అని చెప్పుకోవడంపై మంత్రి స్పందిస్తూ.. రక్షణ రంగంలో అలాగే ఐటీ , మ్యానిఫ్యాక్చరింగ్ రంగాలకు పునాది వేసింది కాంగ్రెస్ పార్టీయే. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పనులు అసంపూర్తిగా ఉంటే, సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సందర్శించి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయించారు. పీఎం మిత్ర పథకం కింద కేంద్రం నుండి 30 కోట్ల నిధులు తెచ్చింది మేమని వివరించారు. బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి మంత్రి ఘాటు వ్యాఖ్యలు చేస్తూ.. మీరు హైప్ లో ఉన్నారు.. మేము ప్రజల్లో హోప్ క్రియేట్ చేస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న 'గేట్ పాస్' కల్చర్‌ను రద్దు చేశామని, అందరినీ కలుపుకుని పారిశ్రామికాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. కేవలం పరిశ్రమలు తేవడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి దక్కేలా ఐటీఐ లను ఏటీసీ లుగా మార్చామని మంత్రి తెలిపారు. ఎంఎస్ఎంఈల కోసం కొత్త పాలసీని తీసుకువచ్చామని, పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని నింపుతూ కక్షసాధింపులు లేని పాలనను అందిస్తున్నామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. రాబోయే మూడేళ్లలో మరిన్ని భారీ పెట్టుబడులను ఆకర్షించి తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ పారిశ్రామిక రాష్ట్రంగా నిలబెడతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

మొదటిపేజీ తరువాయి..

పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు సోమవారంపెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. ఈ సందర్భంగా గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలను పరిశీలించారు. ఈ ఘటనపై అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంపుల, అడవి సోమనిపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించామని తెలిపారు. ఈ పనులను నాసిరకంగా, నాణ్యతలేమితో నిర్మించినా లేదా ఎవరైనా కావాలనే ధ్వంసం చేసినట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని అన్నారు. ఈ విచారణను వేగవంతం చేసి బాధ్యులను గుర్తించాలని ఇప్పటికే విజిలెన్స్ అధికారులను ఆదేశించామని అన్నారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. 'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు.

కృష్ణా జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు. బీఆర్ఎస్ బలహీనమైందని కేసీఆర్‌కు అర్థమైందని.. పార్టీని కాపాడుకోవడానికే మాజీ సీఎం బయటకు వచ్చారని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యలు చేశారు. కెటిఆర్‌తో లాభం లేదని తెలుసుకున్నాడని ఎద్దేవా చేశారు. సోమవారం నాడు మాట్లాడుతూ... కొడుకు, అల్లుడు వల్ల పార్టీ దిగజారుతోందని కేసీఆర్ భావించారని తెలిపారు. పాలమూరు ప్రాజెక్టులను కాంగ్రెస్ పట్టించుకోవడం లేదనేది అబద్ధమన్నారు. కేసీఆర్ ముందు చేసే పని వెనక, వెనక చేసే పని ముందు చేశారని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఇరిగేషన్ కోసం కాదు తాగునీటి కోసమే అని.. సుప్రీం కోర్టులో కేసీఆర్ ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. పదేళ్ల పాటు ఈ ప్రాజెక్టును పక్కన పెట్టారని, దీనికి సమాధానం చెప్పాలన్నారు. కేసీఆర్ నీళ్ల విషయంలో అనేక తప్పిదాలు చేశారని మండిపడ్డారు. తెలంగాణ నీటి హక్కులను వాడుకోవడంలో కేసీఆర్ విఫలమయ్యారన్నారు. బీజేపీ ప్రతి అడుగులో బీఆర్ఎస్ తోడుగా ఉందని ఆరోపించారు. జగన్ దగ్గరకు వెళ్ళి రాయలసీమను రతనాల సీమగా చేస్తానని కేసీఆర్ అన్నారని.. నీటి హక్కులను సాధించకపోవడంలో వైఫల్యం కేసీఆర్ దే అని వ్యాఖ్యలు చేశారు. పాలమూరు ప్రాజెక్టులపై ప్రేమ ఉన్నట్టు కేసీఆర్ నటిస్తున్నారని మంత్రి విమర్శలు గుప్పించారు. యూరియాపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందిస్తూ.. యూరియా కొరతకు కేంద్రమే కారణమన్నారు. సప్లయ్ లేనప్పుడు డిమాండ్ ఎక్కువ అవుతుందని తెలిపారు. ఉన్న యూరియాను సక్రమంగా ఇవ్వాలనుకోవడం తమ తప్పా అని ప్రశ్నించారు. రైతులు లైన్లో ఉండడం చూడలేకనే ప్రత్యామ్నాయ వ్యవస్థ తెస్తున్నామన్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ఎందుకు తెరిపించలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన చారిత్రక తప్పిదాలపై అబద్దాలు ఆపాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యం నుండి కృష్ణా జలాల పంపకాల వరకు బీఆర్ఎస్ నేతలు అనుసరించిన విధానాలు తెలంగాణ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టుగా మారాయని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతలు కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వారి హయాంలోనే కూలిపోయిందని, అటువంటి ఘోర తప్పిదాన్ని సమర్థించుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. రూ. 1.80 లక్షల కోట్లు అప్పు తెచ్చి నిర్మించిన ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనతేనని, ఈ ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద కుంభకోణమని కాగ్ కూడా పేర్కొందని ఆయన గుర్తుచేశారు. ఐదేళ్లలో ఈ ప్రాజెక్టు ద్వారా వినియోగించుకుంది కేవలం 70 నుండి 80 టీఎంసీల నీరు మాత్రమేనని, కేవలం కమిషన్ల కోసమే ప్రాజెక్టు డిజైన్ మార్చారని ఆరోపించారు. కృష్ణా నదీ జలాల పంపిణీ విషయంలో కేసీఆర్, హరీశ్ రావు తెలంగాణకు తీరని అన్యాయం చేశారని మంత్రి విమర్శించారు. 2020లో కృష్ణా బోర్డు సమావేశంలో తెలంగాణకు 33 శాతం నీరు సరిపోతుందని బీఆర్ఎస్ నేతలు రాసివ్వడం వల్లే ఇవాళ ట్రిబ్యునల్ ముందు ఏపీ బలమైన వాదన వినిపిస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే తెలంగాణకు 71 శాతం వాటా కావాలని కేంద్రానికి, ట్రిబ్యునల్‌కు స్పష్టంగా తెలియజేశామని ఆయన వెల్లడించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో కూడా ఏపీతో కుమ్మక్కై, అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేయించుకుని తెలంగాణకు ద్రోహం చేశారని మండిపడ్డారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును పదేళ్లు అధికారంలో ఉండి ఎందుకు పూర్తి చేయలేదని మంత్రి నిలదీశారు. కనీసం కాలువల తవ్వకం కూడా చేపట్టకుండా, ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వకుండా 90 శాతం పనులు పూర్తయ్యాయని అబద్దాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. కక్షతోనే బ్రాహ్మణ వె÷-లలెంల ప్రాజెక్టును పక్కన పెట్టారని, ఎస్సెల్బీసీ, డిండి వంటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా నల్గొండ జిల్లాకు బీఆర్ఎస్ అన్యాయం చేసిందనిఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని, బీఆర్ఎస్ నేతలు చేసిన అప్పులకు నెలకు రూ. 16 వేల కోట్లు వడ్డీ కట్టాల్సి రావడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడే ముందు తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, అక్రమంగా సంపాదించిన సొమ్మును జేబుల్లో నింపుకున్నారని మంత్రి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.



# వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణం

## మంచిర్యాలలో ముగ్గురు, ఖమ్మంలో ఒకరు మృతి

మంచిర్యాల/ఖమ్మం,డిసెంబర్ 25(ప్రజాజ్యోతి): రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకు పెరిగిపోతూనే ఉన్నాయి. అధిక వేగం, నిర్లక్ష్యమైన డ్రైవింగ్ కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన వారు తిరిగి వచ్చే వరకు నమ్మకం లేకుండాపోతున్న పరిస్థితి. అసలు ప్రమాదం ఎక్కడి నుంచి వస్తుందో తెలియడం లేదు. పెద్ద ప్రమాదాలు జరిగి ప్రాణాలతో బయటపడి మృత్యుంజయులుగా ఉన్న వారు ఎందరో ఉండగా.. చిన్న ప్రమాదాలకు ప్రాణాలు కోల్పోయిన వారు ఉన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టినా కూడా ఎక్కడో చోట ప్రమాదాలు జరిగి అనేక మంది మరణిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం మంచిర్యాల, ఖమ్మంలలో జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృత్యువాత పడ్డారు. తాజాగా మంచిర్యాలలో జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. జిల్లాలోని ఇందారం క్రాస్ రోడ్డు వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.



ఆగి ఉన్న బొలెరోను వేగంగా దూసుకొచ్చిన లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. వరి నాట్లు వేసేందుకు మహారాష్ట్ర నుంచి కరీంనగర్ జిల్లాకు 23 మంది కూలీలు బొలెరోలు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఇందారం క్రాస్ వద్ద బొలెరో వాహనం కొద్దిసేపు ఆగింది. ఇంతలో అనుకోని ప్రమాదం వారిని వెంటాడింది. ఓ లారీ అతి వేగంగా దూసుకొచ్చి బొలెరోను ఢీకొట్టింది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఖమ్మం రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన ఘటన సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీలో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాయిడుపేట బైపాస్ రోడ్డు నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న పాముల కేశవులు అనే ద్విచక్ర వాహనదారుడిని ఖమ్మం నుంచి నాయుడు పేట వైపుగా వస్తున్న ఆర్టిసి బస్సు ఢీ కొట్టింది. దింతో తీవ్ర గాయాలపాలైన కేశవులు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఖమ్మం రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యాశాల మార్చురికి తరలించారు.

## భారత్, న్యూజిలాండ్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్యం

మొదటిపేజీ తరువాయి..

ముగిశాయి. ఈ మేరకు భారత ప్రధాని మోడీ, న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌లు ఫోన్ సంభాషణల అనంతరం సోమవారం ప్రకటించారు. ఇప్పటికే భారత్ పలు దేశాలతో ఎఫ్‌టిఎ (స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం)ను కుదుర్చుకుంది. గత కొన్ని సంవత్సరాల్లో భారత్ ఒమన్, యుకె, ఇఎఫ్‌టిఎ దేశాలు, యుఎఇ, ఆస్ట్రేలియా, మారిషస్ దేశాలతో వాణిజ్య ఒప్పందాల తర్వాత తాజాగా న్యూజిలాండ్‌తో కుదర్చుకున్నది ఏడవ ఒప్పందం. '9 నెలల సమయంలో ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చర్చలు ముగిశాయి. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య సంబంధాలను మరింతగా పెంచుకోవాలనే ఉమ్మడి ఆశయం, రాజకీయ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది. ఎఫ్‌టిఎపై ఇద్దరు నాయకులు అంగీకరించారు అని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఘాగా, ఈ స్వేచ్ఛావాణిజ్యం ఒప్పందం ద్వారా ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను గణనీయంగా పెంచుతుంది. మార్కెట్‌ను మెరుగుపరుస్తుంది. పెట్టుబడి ప్రవాహాలను



ప్రోత్సహిస్తుంది. వ్యూహాత్మక సహకారాన్ని బలోపేతం చేస్తుంది. అలాగే ఇరు దేశాల్లో వివిధ రంగాలలోని ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులు, రైతులు, ఎంఎస్ఎంఇలు, విద్యార్థులు, యువతకు కొత్త అవకాశాల్ని కల్పిస్తుంది. రాబోయే ఐదు సంవత్సరాల్లో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయడంతోపాటు, రాబోయే 15 సంవత్సరాలలో న్యూజిలాండ్ నుండి భారత్‌లో 20 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడి సాధించడంపై ఇరువురు నేతలు విశ్వాసం వ్యక్తం చేసినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. న్యూజిలాండ్ నుండి భారత్‌కి అయ్యే ఎగుమతులకు 95 శాతం సుంకాలను తగ్గిస్తుందని న్యూజిలాండ్ ప్రధాని లక్సన్ సోషల్‌మీడియా ద్వారా ప్రకటించారు. ఈ ఒప్పందం వల్ల రాబోయే రెండు దశాబ్దాల్లో న్యూజిలాండ్ నుంచి భారత్‌కి ఎగుమతులు 1.1 నుంచి 1.3 బిలియన్ డాలర్ల మేర పెరుగుతాయని అంచనా. వాణిజ్యాన్ని పెంచడం ద్వారా కివీ ఉద్యోగాలు, అధిక వేతనాలు, కష్టపడి పనిచేసే న్యూజిలాండ్‌వాసులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయి అని న్యూజిలాండ్ ప్రధాని ప్రకటనలో తెలిపారు. ఇరు దేశాల మధ్య బలమైన స్నేహానికి సాక్ష్యమే ఈ ఒప్పందమని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చిలో లక్సన్ భారత్ పర్యటనకు వచ్చారు. అప్పుడు ప్రధానితో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరిపారు. నాలుగుసార్లు చర్చలు జరిపిన తర్వాత ఇరుదేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది.

## భగ్గుమన్న బంగారం వెండి ధరలు

మొదటిపేజీ తరువాయి..

సోమవారం కిలో వెండి ధర ఏకంగా రూ.5 వేలకు పెరిగి ఆల్ టైమ్ రికార్డు రూ.2,31,000 కు చేరింది. వెండి దూకుడు చూస్తుంటే వచ్చే ఏడాది జనవరిలోనే రూ.2,50,000 వేలు పలికినా ఆశ్చర్యపడనక్కరలేదు అంటున్నారు నిపుణులు. సోమవారం దేశంలో బంగారం ధరలు భగ్గుమన్నాయి. యూఎస్ ఫెడ్ ప్రామాణిక వడ్డీ రేటులో కొత తప్పదన్న అంచనాలు బలపడటంతో పసిడి, వెండి ధరలు రికార్డు స్థాయిలో పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు మధ్యాహ్నం 12 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 1,35,280కు చేరుకుంది. కేవలం గంటల వ్యవధిలోనే రూ.1100 మేర పెరిగింది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర కూడా రూ.1000 మేర పెరిగి రూ.1,24,000కు చేరుకుంది. కొన్ని రోజులుగా అడ్డూఅదుపు లేకుండా పెరుగుతున్న వెండి ధర నేడు కూడా అదే ట్రెండ్‌ను కొనసాగిస్తోంది. ఏకంగా రూ.5 వేల మేర పెరిగి రూ.2,19,000కు చేరుకుంది. అంతర్జాతీయంగా కూడా పసిడి, వెండి ధరలు చుక్కలను అంటాయి. 24 క్యారెట్‌ల ఔన్స్ స్పాట్ గోల్డ్ ధర 4,383 డాలర్లను తాకింది. అక్టోబర్‌లో నమోదైన జీవితకాల గరిష్ఠం కంటే 1.5 శాతం మేర పెరిగింది.



ఔన్స్ వెండి ధర కూడా 3.4 శాతం మేర పెరిగి 70 డాలర్లకు చేరువైంది. వెనెజువెలా చమురుపై అమెరికా ఆంక్షలతో పాటు డాలర్ బలహీనపడటం, ఫెడ్ రేట్‌లో కోతపై పెరిగిన అంచనాలతో బంగారం, వెండి ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయని నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్ లో వెండిపై పెరిగిన పెట్టుబడులు, ఎలక్ట్రానిక్స్ లో పెరిగిన వినియోగం, తరిగిన వెండి ఉత్పత్తుల నేపథ్యంలో వెండి ధరల రేటు వేగంగా పెరుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇదే డిసెంబర్ 13వ తేదీన వెండి కిలో ధర రూ.2,10,000ఉండటం గమనార్హం. పసిడి కూడా ఏమాత్రం తగ్గకుండా పరుగు లంకించుకుంది. సోమవారం బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే ? 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,100 పెరిగి రూ.1,35,280కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1000 పెరిగి రూ.1,24,000లకు చేరింది. పసిడి ధరలు కూడా మరింత పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు.

## విద్యార్థులు గణితం పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి






**నిర్మల్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ దర్శనం భోజన్న నిర్మల్ అర్బన్ కేజీబీవీని సందర్శించి రామాను జన్ జన్మదినం సందర్భంగా నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన గణిత ప్రదర్శనను తిలకించారు. విద్యార్థులు గణితంపై ఆసక్తిని పెంపొందించుకోవాలని, గణిత అభివృద్ధి వల్ల ఎన్నో సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయి అని ఆయన తెలియజేశారు. ప్రదర్శనను తిలకించి, విద్యార్థులను ప్రశ్నించి వారి గణితాభివృద్ధిని పరీక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకార మహోత్సవం

- ప్రమాణ స్వీకారం చేసిన సిర్గాపూర్ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు
- నూతనంగా ఎనికైనా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబెర్స్‌కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**నిర్మల్, డిసెంబర్ 22(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండలం సిర్గాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కొండుగారి చైతన్య శంకర్ రెడ్డి, ఉప సర్పంచ్ సాగర్, మరియు వార్డు మెంబర్‌ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులకు మహేశ్వర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అన్ని విధాల అండగా ఉంటానని మహేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, బీజేపీ సీనియర్ నాయకులు మెడిసెమ్మ రాజు, జమాల్, జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్,తో పాటు మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మణుగూరు పి.కే ఓసి డిప్ సైడ్ బ్లాక్ వేలం సింగరేణి

## కోలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సిసిఎల్)కు దక్కేలా చూడాలి

ముఖ్య కార్మిక సంఘాలైన ఐఎన్టియుసి, ఏఐటియుసి, టిబిజికేఎస్, సిఐటియు, టిఎన్టియుసిల నాయకులు

**మంచిర్యాల, 22,డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** సింగరేణి సంస్థకు మణుగూరు పి.కే ఓసి డిప్ సైడ్ బ్లాక్ వేలం సింగరేణి కోలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సిసిఎల్)కు దక్కేలా చూడాలని ముఖ్య కార్మిక సంఘాలైన ఐఎన్టియుసి, ఏఐటియుసి, టిబిజికేఎస్, సిఐటియు ,టిఎన్టియుసి నాయకులు సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. అలాగే ఆ బ్లాక్ జెన్కోకు లేదా ప్రైవేట్ వ్యక్తులకు వెళ్లకుండా నిలువరించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై సోమవారం సింగరేణి భవన్‌లో అన్ని ముఖ్య కార్మిక సంఘాలైన ఐఎన్టియుసి, ఏఐటియుసి, టిబిజికేఎస్, సిఐటియు, టిఎన్టియుసిల సమన్వయంతో కార్యాచరణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పి.కే ఓసి డిప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాల్సిన అత్యవసర అవసరం, దాని ద్వారా ప్రాంతీయ ఉపాధి, సంస్థ భవిష్యత్ స్థిరత్వం, కార్మికుల భద్రతకు కలిగే లాభాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. అలాగే ఈ బ్లాక్ జెన్కోకు వెళ్లకుండా నిరోధించేందుకు చేపట్టాల్సిన సంయుక్త కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అదేవిధంగా కోయగూడెం-3 మరియు సత్తుపల్లి-3 బ్లాకులు కూడా సింగరేణి సంస్థకే దక్కేలా ఎలా కార్యాచరణ చేపట్టాలనే అంశంపై చర్చించిన అనంతరం సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లును కలసి, ఈ అంశంపై సమగ్రంగా చర్చించారు. సింగరేణి సంస్థ స్థిరత్వం, కార్మికుల భవిష్యత్తును కాపాడేందుకు అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటం చేస్తాయని ఈ సమావేశంలో స్పష్టం చేశారు. కోయగూడెం-3, సత్తుపల్లి-3 బ్లాకులు కూడా సింగరేణి సంస్థకే దక్కేలా ఎలా కార్యాచరణ చేపట్టాలనే అంశంపై చర్చించి, ఈ విషయమై ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కను ఇప్పటికే కలిసినట్లు ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్



వివరించారు. త్వరలోనే అన్ని కార్మిక సంఘాల ప్రతినిధులతో మరో సమన్వయ సమావేశం నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో వివిదః యూనియన్‌లకు చెందిన అగ్ర నేతలు ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి జనక ప్రసాద్, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్, టిబిజికేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి, సిఐటియు జనరల్ సెక్రటరీ మంద నరసింహ రావ్, టిఎన్టియుసి అధ్యక్షులు పెద్దపల్లి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ రాజయ్య లు పాల్గొన్నారు. కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటం చేస్తాయని ఈ సమావేశంలో స్పష్టం చేశారు.

## చరిత్ర సృష్టించిన రాముడు

చిన్న వయసులోనే సర్పంచుగా ప్రమాణ స్వీకారం







**జైపూర్, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో రాజకీయ చరిత్రకు కొత్త అధ్యాయం ప్రారంభమైంది, ఒక వ్యవస్థకే సవాల్ విసిరి యువత శక్తిని ప్రజాస్వామ్యంలో ప్రతిబింబిస్తూ రామగిరి రామన్న సర్పంచ్ పీఠాన్ని అధిష్ఠించారు. సాధారణ ఎన్నికల్లో ప్రత్యర్థులను వెనక్కి నెట్టి, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న రామన్న సోమవారం అధికారికంగా సర్పంచుగా ప్రమాణ స్వీకారం చేశారు,అతి చిన్న వయసులోనే గ్రామ ప్రజల మద్దతు పొందుతూ సర్పంచ్‌గా ఎన్నిక కావడం పెగడపల్లి గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. యువతకు ఆదర్శంగా నిలుస్తూ మార్పు కోసం రాజకీయాల్లోకి రావాలన్న సంకల్పంతో రామన్న ఎన్నికల బరిలోకి దిగారు. ఇంటింటి ప్రచారం, ప్రజల సమస్యలపై స్పష్టమైన అవగాహన, గ్రామ అభివృద్ధిపై చూపిన దూరదృష్టి ఆయన విజయానికి ప్రధాన కారణాలయ్యాయి.ఎన్నికల సమయంలో ఎదురైన ఒత్తిళ్లు, వ్యవస్థాగత అడ్డంకులను ధైర్యంగా ఎదుర్కొని ప్రజల తీర్పును తనవైపు తిప్పుకున్నారు, ఇది నా వ్యక్తిగత విజయం కాదు పెగడపల్లి గ్రామ ప్రజల గెలుపు అంటూ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రామన్న చేసిన వ్యాఖ్యలు అందరినీ ఆకట్టుకున్నాయి. గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన యువతకు ఉపాధి అవకాశాలు మౌలిక సదుపాయాల మెరుగుదలే తన ప్రధాన లక్ష్యాలని నూతన సర్పంచ్ స్పష్టం చేశారు. రామగిరి రామన్న విజయంతో పెగడపల్లి గ్రామంలో నూతన ఆశలు చిగురించాయి, యువ నాయకత్వానికి ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు రాబోయే రోజుల్లో గ్రామానికి సరికొత్త దిశ చూపనుందన్న విశ్వాసం వ్యక్తమవుతోంది.

## వాంకిడి మండలంలో రైతు వేదిక అగ్రికల్చర్ ఆఫీసర్ సమయపాలన లోపం

- రైతులు, ప్రజలు ఇబ్బందులు





**ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ డిసెంబర్ 22 :** వాంకిడి మండల కేంద్రంలోని రైతు వేదికలో పనిచేస్తున్న అగ్రికల్చర్ ఆఫీసర్ సమయపాలన పాటించడం లేదని రైతులు, స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం నిర్ణీత సమయానికి కార్యాలయం ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ, అధికారి ఆలస్యంగా రావడం వల్ల రైతులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. వ్యవసాయ సంబంధిత సమస్యలు, పంట బీమా, సబ్సిడీలు, విత్తనాలు, ఎరువుల వివరాల కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని సందర్భాల్లో అధికారి కార్యాలయానికి రాకపోవడం వల్ల రైతులు పనులు పూర్తి చేయలేక తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. ఇలా కొనసాగితే రైతుల సమయం, డబ్బు రెండూ వృథా అవుతున్నాయని, ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి సమయపాలనను కఠినంగా అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సేవ, క్రమశిక్షణ, నైతికతకు జి.వెంకటస్వామి జీవితమే నిదర్శనం

- అదనపు డీసీపీ కె.శ్రీనివాస్
- రామగుండము కమిషనరేట్‌లో ఘనంగా కాకా వెంకటస్వామి వర్ధంతి వేడుకలు





**మంచిర్యాల, 22,డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** సేవ, క్రమశిక్షణ, నైతికతకు జి. వెంకటస్వామి జీవితం నిదర్శనం అని అదనపు డీసీపీ కె.శ్రీనివాస్ అన్నారు. కాక జి వెంకటస్వామి వర్ధంతి వేడుకలను సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, పోలీస్ అధికారులు వెంకటస్వామి చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిసిపి అడ్మిన్ మాట్లాడుతూ, సేవ, క్రమశిక్షణ, నైతికతకు జి. వెంకటస్వామి గారి జీవితం నిదర్శనం అని , సుదీర్ఘకాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని అన్నారు. ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏ ఓ శ్రీనివాస్, పీసీ ఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, శేఖర్, మల్లేశం, సూపరడెంట్స్ ఇంద్రసేన, సందీప్, సంధ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## మంచిర్యాల డే కేర్ సెంటర్‌లో వయోవృద్ధుల సమాఖ్య ప్యాకెట్ డైరీ ఆవిష్కరణ





**మంచిర్యాల, 22,డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య మంచిర్యాల జిల్లా ఆద్వర్యం లో సోమవారం మంచిర్యాల డే కేర్ సెంటర్ లో వయోవృద్ధుల సమాఖ్య ప్యాకెట్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పలుగుల రాంచంద్రయ్య హాజరు అయ్యారు . మంచిర్యాల డే కేర్ సెంటర్‌లో జరిగిన జిల్లా వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య నూతనకమిటీ అభినందన కార్యక్రమానికి హాజరైన ఆయన నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు సయిండ్ల మొండయ్య, ప్రధాన కార్యదర్శి కేశిరెడ్డి మధుసూదనరెడ్డి, కోశాధికారి సీ హెచ్ రామయ్యలను శాలువాలతో సన్మానించారు. అలాగే ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు దేవిదాస్ దేష్పాండే కూడా వారిని సన్మానించారు. అనంతరం పలుగుల రాంచంద్రయ్య 2026 సంవత్సర ప్యాకెట్ డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో సబ్యులు దయానంద్, సత్యనారాయణ, అశోక్, పళ్ళ సత్యనారాయణ, గంగాధర్, రామయ్య, రాజిరెడ్డి, రవీందర్ రావు, శంకర్ గౌడ్, పెద్దయ్య,అల్లాడి కిషన్ తదితరులు పాల్గోన్నారు.

## ఒక్కరోజు వేతనాన్ని దేవపూర్ సిమెంట్ కార్మికులకు చెల్లించండి


- ముల్కల్ల రాజేంద్రప్రసాద్, మంచిర్యాల జిల్లా బిఎస్పి అధ్యక్షులు



**మంచిర్యాల, 22,డిసెంబర్, (ప్రజా జ్యోతి) :** ఒక్కరోజు వేతనాన్ని దేవపూర్ సిమెంట్ కార్మికులకు చెల్లించాలని మంచిర్యాల జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ కోరారు .సర్పంచ్ వార్డు మెంబర్ రెండో విడత ఎన్నికల్లో దేవపూర్ సిమెంట్ కార్మికులకు వేతనంతో కూడిన సెలవు దినాన్ని అమలు చేయాల్సింది పోయి దేవాపూర్ సిమెంట్ కంపెనీ యజమాన్యం ఎలక్షన్ రోజున వేతనంతో కూడిన సెలవు దినాన్ని ప్రకటించకపోవడం పట్ల బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయం పై సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌కు, మంచిర్యాల జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించామన్నారు. దేవపూర్ సిమెంట్ కార్మికులకు ఒకరోజు వేతనాన్ని అదనంగా చెల్లించకపోతే కార్మికులతో కలిసి బహుజన సమాజ్ పార్టీ ఉద్ధమిస్తుందన్నారు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ దాగం శ్రీనివాస్, సామాజిక నాయకులు పెరుగు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగు సుప్రియ వెంకట్ రెడ్డి అను నేను

- ప్రమాణ స్వీకారం చేసిన చిట్యాల గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు
- ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**నిర్మల్, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ రూరల్ మండలంలోని చిట్యాల గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన ఏనుగు సుప్రియ వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ రమేష్, మరియు వార్డు మెంబర్‌ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన్ సభ్యులకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మేడిసెమ్మ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, మండల నాయకులు జమాల్, అనిల్, మాజీ ఎంపీపీ మౌలానా, జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్‌తో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం

- ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**మంచిర్యాల, 22,డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా కేంద్రం లోని కాలేజ్ రోడ్డు లో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణ పనులను సోమవారం ఆకస్మికంగా సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం 129.25 కోట్ల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల వ్యయంతో క్రిటికల్ కేర్ విభాగం లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు మరింత చేరువలో వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా వైద్యులు, సిబ్బంది సంఖ్య పెంపొందించేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతకుముందు పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను పరిశీలించారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక చేయూత అందించి మహిళలు ఆర్థిక స్వావలంబన పొందే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళా భవన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పర్యవేక్షణలో సాగిన మాక్ ఎక్సర్సైజ్








**నిర్మల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ పట్టణంలోని జిఎన్ఆర్ కాలనీలో సోమవారం, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ- ఎన్ఎండిఏ), రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి నేతృత్వంలో విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించారు. ఈ మాక్ ఎక్సర్సైజ్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పర్యవేక్షణలో జరిగింది. మాక్ ఎక్సర్సైజ్‌లో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించారు. భారీ వర్షాలు, వరదలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షితంగా కాపాడేందుకు, ప్రజల భాగస్వామ్యం, అధికారుల మధ్య సమన్వయం కొరకు ఈ మార్క్ ఎక్సర్సైజ్ నిర్వహించారు. ఇందులో భాగంగా విపత్తు పరిస్థితులు ఏర్పడినట్లు కృత్రిమంగా సృష్టించి, సహాయక కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా వరదలు, నదులు, ముంపు ఇండ్లలో చిక్కుకున్న ప్రజలను రక్షించుట, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి ప్రథమ చికిత్స అందించుట, ఆసుపత్రికి తరలించుట, పునరావాసం కల్పించుట, భోజనం, తదితర అంశాలను వాలింటర్ల భాగస్వామ్యంతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, విపత్కర పరిస్థితుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై, వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయం, ప్రజల భాగస్వామ్యం కొరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా భవిష్యత్తులో విపత్కర పరిస్థితిలు ఏర్పడితే వాటిని ఎటువంటి నష్టం కలగకుండా సులభంగా అధిగమించవచ్చునని అన్నారు. భారీ వర్షాలు, వరదలు, విపత్కర పరిస్థితుల్లో అప్రమత్తత, తక్షణ స్పందన, సహాయక చర్యలు, వైద్య సహాయం, పునరావాసం వంటి అంశాల ద్వారా ప్రాణ నష్టం నివారించవచ్చునని పేర్కొన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సహకరించిన ప్రజలకు, ఎన్ సిసి విద్యార్థులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారులు ప్రభాకర్, శివాజీ, వివిధ శాఖల జిల్లా అధికారులు జీవరత్నం, నరసింహా రెడ్డి, రాజేందర్, శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్లు రాజు, ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీల పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన

### మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి డాక్టర్ మణికంఠ గౌడ్

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి): సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని మక్తల్,మాగనూరు, క్రిష్ణా, ఊట్కూర్, నర్వ మండలాలలోని గ్రామాలలో 17న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డు



సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులకు,ఉ పసర్పంచ్ లకు మరియు వార్డు సభ్యులకు మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి డాక్టర్ మణికంఠ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేయాలని ఆ బాధ్యత గ్రామ సర్పంచులకు, ఉపసర్పంచ్ లకు మరియు వార్డు సభ్యులదే అని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామంలో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులను సత్వరంగా సమకూర్చాలని గ్రామ ప్రజలు ఎంతో నమ్మకంగా సర్పంచ్ మరియు వార్డు సభ్యులుగా ఎన్నుకున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయొద్దని కోరారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని తెలిపారు.

## క్రీడలతో ఆత్మవిశ్వాసం క్రమశిక్షణ

**- టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్**

వనపర్తి టౌన్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి): ఆటలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ఐజేయు కార్యదర్శి మధు గౌడ్ అన్నారు. పట్టణ కేంద్రంలో గోపాలపేటరోడ్ లోని సెయింట్ థామస్ పాఠశాలలో ఛాంపియన్షిప్ వాలీబాల్ పోటీలను సోమవారం టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. క్రీడల వల్ల విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని, క్రమశిక్షణను, శారీరక దృఢత్వాన్ని కలగజేస్తాయని చెప్పారు. ప్రధానంగా వాలీబాల్ క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. వనపర్తి విద్యతో పాటు క్రీడలకు ఎంతో ప్రసిద్ధి చెందిందని ఇక్కడి క్రీడాకారులు రాష్ట్ర




జాతీయ స్థాయిలో రాణించిన సందర్భాలు ఉన్నాయని వివరించారు. విద్యార్థులు చదువును కొనసాగిస్తూ ఉన్నతంగా రాణించాలని దీనికి తోడు క్రీడల వల్ల మంచి ఆరోగ్యంతో పాటు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలకు ఆస్కారం కల్పిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పాఠశాల ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(ఐ జె యూ) వనపర్తి జిల్లా అధ్యక్షుడు డి. మాధవరావు, యూనియన్ నాయకులు లట్టుపల్లి రవి కాంత్, పి ఈ టి లు ఉమాశంకర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్యే

అడ్డాకుల. డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి ) ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచి గెలిచిన సర్పంచ్ అభ్యర్థుల ప్రమాణ శ్రీకారం కార్యక్రమానికి సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్



రెడ్డి హాజరై సర్పంచులను శాలువాతో సన్మానించారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 8, టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 7 బిజెపి బలపరిచిన అభ్యర్థులు ఒక్కరు ఇండిపెండెంట్ అభ్యర్థి ఒక్కరు, సర్పంచులుగా గెలుపొందారు. గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు పద్మజా రెడ్డి హాజరయ్యారు.

## సర్పంచ్ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సోమనాద్రి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 22: అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం జింకలపల్లి గ్రామములో సోమవారం రోజున సర్పంచ్ ఉప్ప సర్పంచ్ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎర్రవల్లి మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సోమనాద్రి గ్రామ సర్పంచ్ మద్దిలేటి,ఉప సర్పంచ్ సోమన్న గ్రామ సెక్రెటర్ శారద ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.అనంతరం సోమనాద్రి ప్రమాణ స్వీకారం చేసిన వారిని శాలువా.పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## మంథన్ గోడ్ గ్రామ సర్పంచ్ గా కె.రాజేందర్ గౌడ్ ప్రమాణ స్వీకారం

**-మంథన్ గోడ్ గ్రామ ప్రజలకు అన్ని వేల అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా: సర్పంచ్ రాజేందర్ గౌడ్**

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మక్తల్ మండలం మంథన్ గోడ్ గ్రామంలో ఈ నెల 17న జరిగిన మంథన్ గోడ్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ కె. రాజేందర్ గౌడ్ ఉప సర్పంచ్ కుర్వ సాబెన్నతో పాటు వార్డు మెంబర్లు నేడు గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కె.రాజేందర్ గౌడ్ భారత రాజ్యాంగాన్ని చేతపట్టి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు ఉప సర్పంచ్ తన వార్డ్ మెంబర్లతో కలిసి ఊరేగింపు నిర్వహించి పంచాయతీ కార్యాలయంలో బ్రాహ్మణుల వేదమంత్రాల మధ్య కె.రాజేందర్ గౌడ్ తో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు మంథన్ గోడ్ గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేయించారు. సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ కుర్వ సాబెన్న,వార్డు మెంబర్లు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం సర్పంచ్ రాజేందర్ గౌడ్ తల్లిదండ్రుల, కుటుంబసభ్యుల ఆశీర్వాదాలు తీసుకొని ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లతో కలిసి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు దర్శనం చేస్తున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకృష్ణారెడ్డి, కొళ్ల వెంకటేష్, స్నేహితులు ప్రజలు పలువురు నూతన గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కె



రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ 17న జరిగిన ఎన్నికల్లో మంథన్ గోడ్ గ్రామ ప్రజలు గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు వారి యొక్క అమూల్యమైన ఓటు నాకు వేసి విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. నమ్మకంతో తనను సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళ్తానని గ్రామంలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాజేందర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ వనజ ఆంజనేయులు గౌడ్,పంచాయతీ సెక్రెటరీ అచ్యుతానంద్, వార్డు మెంబర్లు కె.శశికళ, యం.సత్యనారాయణరెడ్డి,కె.శారద, బి.రాజేశ్వరి, పింజరి మహేబూబ్ అలీ, మాల కురుమతి,జెజ్జెలి లక్ష్మమ్మ,ఈడ్గి బ్రహ్మయ్య, పులిమామిడి తిరుపతి,కుర్వ మహేష్ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుర్లపల్లి గ్రామం సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన గవినోళ్ళ గాల్ రెడ్డి

**-సర్పంచ్ గాల్రెడ్డిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి**

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి): గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తనకు అవకాశం కల్పించిన గొల్లపల్లి గ్రామ ప్రజలకు సర్పంచి గవినోళ్ళ గాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్ మండలం గుర్లపల్లి గ్రామంలో 17న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ గా, వాడు నెంబర్లుగా గెలుపొందిన నూతన పాలకవర్గం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ యోగేందర్ రెడ్డి గుర్లపల్లి గ్రామ సర్పంచ్ గా గవినోళ్ళ గాల్ రెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఉప సర్పంచ్ గా సి.మల్లేష్, వార్డు మెంబర్లుగా రాములమ్మ, మమత, మహేందర్, శ్రీనివాస్,ఆనంద్ చే ప్రమాణస్వీకారం చేయించారు. ఇట్టి ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి నూతన సర్పంచ్ గాల్ రెడ్డి తో పాటు నూతన పాలకవర్గాన్ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాల తర్వాత తన గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలన్న మీ గ్రామానికి చెందిన వ్యక్తి గాల్ రెడ్డి కల నెరవేరింది. గొల్లపల్లి గ్రామ ప్రజలు పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా గ్రామాన్ని అభివృద్ధి



చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో పని చేయాలి

**- పార్టీలు అతీతంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలి**
**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి): వనపర్తి జిల్లా వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన గ్రామ పాలకవర్గాలు గ్రామాల అభివృద్ధికి



సమన్వయంతో, పార్టీలకతీతంగా పని చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం వివిధ మండలాల్లో నిర్వహించిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా కొలువుతీరిన గ్రామ పాలకవర్గాన్ని శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికలు ముగిశాయని, గెలిచినవారు%-%ఓడినవారు అన్న తేడా లేకుండా గ్రామంలో అందరూ సమానమేనని పేర్కొన్నారు. ఇక నుంచి గ్రామాభివృద్ధే లక్ష్యంగా కొత్త పాలకవర్గం సమిష్టిగా పని చేయాలని సూచించారు. ప్రతి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పెద్ద జీతగాడిలా పనిచేస్తూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీంలో విజయం సాధించిన తొలి సర్పంచులు మీరేనని, ప్రభుత్వానికి ఎక్కడా చెడ్డపేరు రాకుండా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను నెల రోజుల్లో పరిష్కరించి, గ్రామాలను అద్దంలా తీర్చిదిద్దాలని సర్పంచులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఖిల్లా ఘణపురం మండలం %-% రోడ్డు మీద తండా, ఖిల్లా ఘణపురం, సోలిపుర్, పెద్దమందడి మండలం %-% వీరాయపల్లి, పామిరెడ్డిపల్లి, చిన్నమందడి, పెద్దమందడి, పెబ్బేరు మండలం %-% తోమాలపల్లి, శాఖాపురం, వై కంచిరావుపల్లి గ్రామాలలో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో పాల్గొని ప్రసంగించారు. గ్రామాలకు అవసరమైన నిధులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. పెద్ద ఎత్తున అవసరమయ్యే అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నిధులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధుల నుంచి నిధులు రాబట్టి గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సర్పంచులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గవర్నర్ వనపర్తి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి): డిసెంబర్ 23న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ వనపర్తి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మంగళవారం మధ్యాహ్నం 4.00 గంటలకు వనపర్తి పట్టణంలోని ఐ.డి.ఒ.సి సమావేశ మందిరానికి చేరుకొని పోలీస్ గౌరవ వందనం స్వీకరించనున్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి పథకాలపై ఏర్పాటు చేసిన



స్టాళ్లను సందర్శించడం, మొక్కలు నాటే కార్యక్రమం, ఫోటో సెషన్లో పాల్గొననున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే వనపర్తి జిల్లా నుండి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందిన ప్రముఖ కవులు, కళాకారులతో గవర్నర్ పరిచయ కార్యక్రమం ఉన్నందున ఆ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను సమర్థవంతంగా చేయాలని ఆర్డీఓ సుబ్రమణ్యంను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, కలెక్టరేట్ ఎ.ఒ భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ మ్యాపింగ్‌లో వేగం పెంచాలి

**- ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై కలెక్టర్ ఫోకస్**

వనపర్తి, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి): స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్)లో భాగంగా 2025 ఓటర్ జాబితాను 2002 ఓటర్ జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సమీకృత జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్య నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈఓ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, 2002 ఓటర్ జాబితాతో 2025 ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే 2002 ఓటర్లను వారి




కుటుంబ సభ్యులతో అనుసంధానించే లింకేజీ ప్రక్రియను బూత్ స్థాయి అధికారులు సమర్థవంతంగా చేపట్టాలని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం తహసీల్దార్లతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు కేవలం 48.96 శాతం మ్యాపింగ్ మాత్రమే పూర్తయిందని తెలిపారు. ప్రక్రియను మరింత వేగవంతం చేసి లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. ప్రతి మండలం నుంచి ప్రతిరోజూ కనీసం 100 మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. 10 శాతం కన్నా తక్కువ పురోగతి ఉన్న మండలాల్లో బాధ్యులపై షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సూచించారు. ఈ విషయంపై బూత్ లెవల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని తహసీల్దార్లను ఆదేశించారు. అదేవిధంగా, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితాలో బ్లర్‌గా ఉన్న ఫోటోలను పోలింగ్ కేంద్రాల వారీగా గుర్తించి, ఫారం%-%8 ద్వారా బూత్ లెవల్ అధికారుల సహకారంతో అప్‌డేట్ చేసే ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అనిత కృష్ణ సాగర్ సర్పంచ్ ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే హాజర్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 22: అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి సర్పంచ్ ఉప్పరి అనిత కృష్ణసాగర్



సోమవారం రోజున ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు హాజరై నూతన పరిపాలక కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమములో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ జ్యోతి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 22: అలంపూర్ నియోజకవర్గం వడేపల్లి మండలం కొంకల గ్రామములో సోమవారం రోజున ఉదయం 10:30” లకు సర్పంచ్ వడ్డే జ్యోతి వరదరాజు ప్రమాణం స్వీకార కార్యక్రమంలో పాల్గొన వడ్డేపల్లి



మండల మాజీ వైస్ యంపిపి చంద్రశేఖర్ సర్పంచ్, ఉప్పసర్పంచ్ వడ్డే సంజీవ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం చేసిన వారికి నూతన పరిపాలక కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం సర్పంచ్ ఉప్ప సర్పంచ్ వార్డు సభ్యలను శాలువ పూలమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పంచాయతీ సిబ్బంది కార్యదర్శిలు పాల్గొన్నారు.

## కందూరు బిజెపి సర్పంచ్ బోయ రాధ ప్రమాణ స్వీకారం

**హాజరైన బిజెపి నేషనల్ కౌన్సిల్ సభ్యురాలు పద్మజ రెడ్డి,**

అడ్డాకుల, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) అడ్డాకుల మండలంలోని కందూరు గ్రామపంచాయతీలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బోయ రాధ రమేష్ గెలుపొందారు. సోమవారం జరిగిన ప్రమాణ స్వీకారానికి భారతీయ జనతా పార్టీ నేషనల్ కౌన్సిల్ నెంబర్ పద్మజ రెడ్డి, పాల్గొన్నారు. ఈ



కార్యక్రమంలో ఉప సర్పంచ్ నట్టల గోపాల్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గట్టు మల్లేష్, అడ్డాకుల మండల అధ్యక్షులు బోయ రమేష్, పంచాయతీ సెక్రెటరీ అర్జున్, జిపిఓ నరసింహులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏఐడీపిసి జిల్లా అధ్యక్షుడిగా తంగెళ నవీన్ రెడ్డి



పరకాల, డిసెంబర్ 22, (ప్రజాజ్యోతి) : ఆల్ ఇండియా దళిత్ యాక్షన్ కమిటీ (ఏఐడీఏసి) హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా నడికూడ మండలం నర్సక్కపల్లె గ్రామానికి చెందిన తంగెళ నవీన్ రెడ్డిని నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర ఏఐడీఏసి అధ్యక్షులు రత్నం శైలేందర్ తెలిపారు. పేదవర్గాల సామాజిక చైతన్యం, ఆర్థికాభివృద్ధి కోసం అన్ని కులాల ప్రజలకు సమన్యాయం కల్పించాలనే లక్ష్యంతో నిరంతరం పనిచేస్తున్నందున ఆయనను జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడి ఆర్థికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి అని డా.బీఆర్ అంబేడ్కర్ చెప్పిన మాట అక్షర సత్యమని అన్నారు. కుల, మత, వర్గ, లింగ భేదం లేకుండా ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, ఓసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సమన్యాయం జరగాలన్నారు. తనను గుర్తించి జిల్లా అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు రత్నం శైలేందర్‌కు, జాతీయ అధ్యక్షులు డా.చినారాముకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పర్యాటక బ్రోచర్ ఆవిష్కరణ

– జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) : జయశంకర్ భూపా లపల్లి జిల్లా ఐడిఓసి కార్యాల యంలో జిల్లా కలెక్టర్ ఆకుల శర్మ పర్యాటక బ్రోచర్ ఆవి ష్కరించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటక ప్రదేశాల సమాచారంపై పోటీలు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. పర్యాటకశాఖ 100 ప్రదేశాలను వీకెండ్ డెస్టినేషన్ చేయడానికి ప్రోత్సాహికుల నుండి పర్యాటక ప్రాంతాలను పర్యాటక శాఖ వెబ్సైట్లో అప్లోడ్ చేయడానికి ఈ పోటీలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలను ప్రాచుర్యం కల్పించే విధంగా 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ పేరుతో పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలోని పర్యాటక ప్రదేశం స్పష్టంగా కనిపించేలా మూడు ఫోటోలు, 60 సెకండ్ల వీడియో 100 పదాల్లో ప్రత్యేకతను వివరిస్తూ జనవరి 5లోగా గూగుల్ ఫామ్‌లో సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా పర్యాటక అధికారి రఘు తదితరులు పాల్గొన్నారు.

## నాగారం సర్పంచ్ లావణ్య ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే నాగరాజు



హసన్‌పర్తి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి) : హసన్‌పర్తి మండల పరిధిలోని నాగారం గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా ఎన్నికైన సందరాజు లావణ్య-సంతోష్‌తో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై నూతన ప్రజాప్రతినిధులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.ప్రమాణస్వీకార కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజును గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా సర్పంచ్ పని చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, విద్య, ఆరోగ్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే గ్రామం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్య మాట్లాడుతూ గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న కోతుల సమస్యను బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రత్యేక చర్యలు తీసుకొని పరిష్కరించేందుకు కృషి చేసినట్లు తెలిపారు. అలాగే గ్రామంలోని రహదారులు, కాలువల సమస్యలను దశలవారీగా పూర్తిగా పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిలుగుల గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన గణ బోయిన సృజన





ఎల్కతుర్తి డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) : ఎల్కతుర్తి మండలంలోని జిలుగుల గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం సభ్యులు ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు సోమవారం బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ గా గణబోయిన సృజన, ఉప సర్పంచ్‌గా పెద్ది శ్రీపాల్ రెడ్డి, అలాగే నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు తమ బాధ్యతలను స్వీకరించారు మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. జిలుగుల గ్రామ పంచాయితీ కార్యదర్శి రావుల సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. గ్రామస్తులు ప్రజాప్రతినిధులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన వార్డు సభ్యులు, పెద్ది శోభారాణి, రావుల రాధిక, తౌటం తిరుపతి, బొమ్మగాని కీర్తన, ఇల సాగరం ప్రశాంత్, కుక్కల సరిత, ఆరెపల్లి రమేష్ , ఆరెపల్లి శ్రీనివాస్, కింసారపు నీతి,ప్రమాణ స్వీకారం అనంతరం, సర్పంచ్ సృజన,ఉప సర్పంచ్ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని ప్రజల సహకారంతో పారదర్శకమైన పాలన అందిస్తామని తెలిపారు. త్రాగునీరు పారిశుధ్యం రహదారులు వీధి దీపాలు పేదల సంక్షేమం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. గ్రామ సమస్యలను ప్రజలతో కలిసి చర్చించి పరిష్కరిస్తామని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా పాలన సమగ్ర గ్రామాభివృద్ధి ప్రతి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా పాలన సాగిస్తామని నూతన పాలకవర్గం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటం నరేందర్, గూటం జోగి రెడ్డి, రావుల రమేష్, బోల్లెడ్ల సమ్మిరెడ్డి, ముచ్చ బుచ్చిరెడ్డి, కుక్కల ఎర్రయ్య, ఇరిగేసి సంపత్ రావు, రావుల గుండయ్య, గ్రామపంచాయతీ కారోబార్ ఎండి హైమద్ పాషా, గ్రామ పెద్దలు కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వల్బాపూర్ గ్రామంలో నూతన పాలకవర్గం ఘన ప్రమాణ స్వీకారం



ఎల్కతుర్తి డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి) : ఎల్కతుర్తి మండలంలోని వల్బాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉత్సాహభరిత వాతా వరణంలో జరిగింది. గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి

### సర్పంచ్‌గా పోనగంటి శ్వేత ప్రమాణ స్వీకారం


శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌గా పొనగంటి శ్వేత,ఉప సర్పంచ్‌గా అంబాల అనిల్ అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు తమ బాధ్యతలను స్వీకరించారు. గ్రామ పాలన అధికారి పి.ఎస్. నవీన్ రెడ్డి నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన వార్డు సభ్యులు.పోతిరెడ్డి కుమార స్వామి,అంబాల రేణుక,ఊదర శ్రీను,అంబాల రాధ,అంబాల కిషోర్,అంబాల కరుణ,అంబాల సునిత,అంబాల నాగరాజ, ముక్క లావణ్య ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ పొనగంటి శ్వేత మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని,ప్రజల సహకారంతో పారదర్శకమైన పాలన అందిస్తామని తెలిపారు. తాగునీరు,పారిశుద్ధ్యం, రహదారులు,వీధి దీపాలు,పేదల సంక్షేమం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.గ్రామ సమస్యలను ప్రజలతో కలిసి



చర్చించి పరిష్కరిస్తామని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే విధంగా పాలన సాగిస్తామని నూతన పాలకవర్గం హామీ ఇచ్చింది. ఈ కార్యక్రమం గ్రామంలో కొత్త ఆశలు, అభివృద్ధిపై నమ్మకాన్ని కలిగించిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో నూతన పాలక వర్గం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నీల చారే దిక్కు

- మెనూ ప్రకారం భోజనం పెట్టని అధికారులు
- కొండాయి ఆశ్రమం పాఠశాలలో వెలుగు చూసిన వైనం
- వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి – ఎస్ఎఫ్ఐ
- ములుగు జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్



ఏటూరునాగారం డిసెంబర్ 22 ప్రజా జ్యోతి : ఏటూరు నాగారం మండలంలో నీళ్ల చారుతో భోజనం పెడుతూ మెన్ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించకుండా నిర్లక్ష్యం చేస్తున్న కొండాయి ఆశ్రమ పాఠశాల వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. గత కొన్ని నెలల నుంచి నీల చారుతో భోజనం పెట్టేస్తున్నారని విచారణ జరిపి ఆ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్ డిమాండ్ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ ఆశ్రమ పాఠశాలలో సర్వే చేసి సర్వేలో భాగంగా కొండాయి ఆశ్రమ పాఠశాలలో విధుల్లో కూడా వార్డెన్ సరిగ్గా హాజరు కావడం లేదని అన్నారు అదేవిధంగా హాస్టల్లోనే పూర్తిస్థాయిలో ఫ్యాన్లు మరుగుదొడ్లు కనీసం త్రాగటానికి మంచి నీరు కూడా ఆ యొక్క పాఠశాలలో ఉండటం లేదని వారన్నారు ఆ యొక్క వార్డెన్ ని విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా అధికారి స్వగ్రామంలోనే ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల పరిస్థితి ఈ విధముగా ఉంటే మారుమూల గ్రామీణ ప్రాంతాలలోనీ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలని అన్నారు.




సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో విద్యార్థులంతా ఏకమై ఐటీడీఏ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మోరంచపల్లిలో వరద ప్రమాదాలపై మాక్ డ్రిల్ నిర్వహణ



భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) : జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఎన్‌డిఎంఏ ఆదేశాల మేరకు సోమవారం రోజున మోరంచపల్లి వాగు పరిధిలో వరదల వంటి విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాక్ డ్రిల్ నిర్వహించారు.భారీ వర్షాల కారణంగా వరదలు రావడం, వాగులు ఉప్పొంగడం, ప్రజలు మరియు పశువులు నీటిలో చిక్కుకుపోవడం వంటి విపత్తు పరిస్థితుల్లో ప్రజలను, పశువులను కాపాడేందుకు ముందస్తు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



అవగహన కార్యక్రమం మాక్ డ్రిల్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. వరదల సమయంలో జిల్లా యంత్రాంగం తక్షణమే ఎలా స్పందించాలి, వివిధ శాఖలు సమన్వయంతో సహాయక చర్యలను ఎలా అమలు చేయాలి అనే అంశాలపై ప్రత్యక్షంగా ప్రదర్శించారు. మోరంచపల్లి వాగులో వరద ప్రవాహంలో చిక్కుకున్న వ్యక్తులను, పశువులను సురక్షితంగా రక్షించే విధానాలు, నీటిలో కొట్టుకుపోయిన వారిని గుర్తించి బయటకు తీసుకురావడం, అవసరమైతే పరిసర కాలనీలను ఖాళీ చేయించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానాలను



మాక్ డ్రిల్ ద్వారా చూపించారు.అలాగే అత్యవసర సేవలు తదితర అంశాలను వివరించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఆశోక్ కుమార్, విజయలక్ష్మి, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, ఆర్డిఓ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్, పశు సంవర్ధక శాఖ అధికారి డా కుమార స్వామి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డామధుసూదన్, జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, ఇరిగేషన్ ఈ ఈ బసవ ప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ తరుణి ప్రసాద్, ఈడీఎం శ్రీకాంత్ వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తులను ఏకం చేయడమే నా కర్తవ్యం

– గోపా జిల్లా కన్వీనర్ సునీత-రమేష్ గౌడ్

– జిల్లా కేంద్రంలో గోపా భవనం ఏర్పాటుకు కృషి.



భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, డిసెంబర్ 22 : గౌడ కులస్తులను ఏకం చేయడమే తన కర్తవ్యంగా భావించి.. గౌడ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ (గోపా) బలోపేతానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని, త్వరలోనే గోపా భవనం నిర్మాణంకు విశేష కృషి చేస్తున్నట్లు గోపా జిల్లా కన్వీనర్ బుర్ర సునీత-రమేష్ గౌడ్ లు తెలిపారు. సోమవారం బుర్ర సునీత-రమేష్ గౌడ్ దంపతులు హన్మకొండలోని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్ ఇంట్లో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. కాగా బోనగాని యాదగిరి గౌడ్ బుర్ర సునీత-రమేష్ గౌడ్ దంపతులతో పాటు బాలగోని రమేష్ గౌడ్‌లను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం గోపా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ బుర్ర సునీత-రమేష్ గౌడ్ దంపతులు మరియు బాలగోని రమేష్ గౌడ్‌లు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గోపా సభ్యత్వం పొంది..గౌడ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు గౌడ కులస్తులకు పిలుపునిచ్చారు. గోపా భవనం మరియు నిరుపేద గౌడ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించేందుకు..గోపా రాష్ట్ర కమిటీ, హన్మకొండ, వరంగల్ జిల్లాల కమిటీల సూచనలతో ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతిభ కనబరిచిన గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కార్ అవార్డులను త్వరలో ఇవ్వనున్నట్లు తెలిపారు. గౌడ విద్యార్థుల చదువులను ప్రోత్సహించడం కోసం వారికి నగదు బహుమతితో పాటు శాలువాతో సత్కరించి..మెమొంటోను అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామ గ్రామాన గోపాను విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల మహేందర్ గౌడ్, గౌడ సంఘం నాయకులు బొమ్మ సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు వార్డు సభ్యులకు మంత్రి సీతక్క శుభాకాంక్షలు

– బాధ్యతాయుతంగా పనిచేయాలని హితవు – ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుంది.

– ధైర్యంగా ముందుకు సాగాలని సూచించిన మంత్రి సీతక్క




ఏటూర్ నాగారం డిసెంబర్ 22 ప్రజా జ్యోతి : గ్రామ ప్రజాస్వామ్యానికి బలం చేకూర్చే విధంగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొంది నేడు పదవి బాధ్యతలు చేపట్టిన నూతన సర్పంచులు, వార్డు సభ్యులకు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల నమ్మకంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన దిశగా బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు. గ్రామాలే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని పేర్కొన్న మంత్రి..సర్పంచులు వార్డు సభ్యులు సమిష్టిగా పనిచేస్తేనే పల్లె ప్రగతి సాధ్యమవుతుందనీ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపే నాయకత్వం అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకరిస్తుందని, ప్రజాప్రతినిధులు ధైర్యంగా ముందుకు సాగాలని మంత్రి సీతక్క భరోసా ఇచ్చారు.

## పీసా మహోత్సవంలో “ఉప్పెన్న బేరలు“ఆట,

– ఐటిడిఏ ఏటూరూ నాగారం వసంతరావు ఏపీఓ జనరల్



ఏటూరునాగారం డిసెంబర్ 22 ప్రజా జ్యోతి : జాతీయ స్థాయిలో పీసా 10 రాష్ట్రాలు) ఆంధ్రప్రదేశ్ విశాఖ పట్నం లో రెండు రోజులపాటు 23, 24లలో పెసా మహోత్సవం నిర్వహించడం జరుగుతుందనీ. ఈ మహోత్సవంలో ఐటిడిఏ ఏటూరునాగారం నుండి ఆదివాసీల సంప్రదాయ అట “ఉప్పెన బేరలు “ఆటను ప్రదర్శన చేయుటకు వెళుతున్నట్లు ఏపీఓ వసంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అట నిండు పున్నమి వెన్నెలలో వ్యవసాయ పనులు పూర్తి చేసుకొని పొద్దంత చేసిన కష్టాన్ని, అలసటను మరసిపోవడానికి సరదాగా వయసుతో సంబంధం లేకుండా ఆలు, మగలు ఆడుకొనే అట, గ్రామీణ సంప్రదాయ ఆటలు కనుమరుగు అవుతున్న క్రమంలో ఎంఓ పిఆర్డి భారత ప్రభుత్వం గుర్తించి అవకాశం కల్పించడం వలన వారికీ ధన్యవాదములు తెలిపారు. వీరితో పాటు నూతంగా సర్పంచ్ లుగా ఎన్నికైన పూసుర్ సర్పంచ్ దబ్బకట్ల సుమన్ ని, రాజన్న పేట సర్పంచ్ పోడెం నర్సింగరావు ఇద్దరు సర్పంచ్ ను తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు. లైజన్ అధికారిగా పీసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ గార్లను పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ఏవో రాజ్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయంలోని డతాసిల్దార్ అనిల్, అకౌంట్స్ ఆఫీసర్ సంతోష్, ఐటిడిఏ మేనేజర్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ముందస్తు క్రిస్మస్ పండుగ వేడుకలు




ఏటూర్ నాగారం డిసెంబర్ 22 ప్రజా జ్యోతి : క్రిస్ మాస్ పండుగా సందర్భంగా, స్థానిక బస్టాండ్ నుండి ఆకులవారి ఘనపురం ప్రధాన రహదారిపై దేవుని. వాక్యం చదివి వినిపిస్తూ క్రిస్మస్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, వాలియాబి సలీమ్, కూరపాటి కుమార స్వామి, పాస్టర్ అలియాజార్, తదితరులు పాల్గొన్నారు.

## ఏటూర్ నాగారం మండలంలో నూతన సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం



ఏటూర్ నాగారం, డిసెంబర్ 22 ప్రజా జ్యోతి : ములుగు జిల్లా ఏటూర్ నాగారం మండలంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచ్‌లు ఏటూర్ నాగారం కాకులమర్రి శ్రీలత . ఆల్లవారి ఘనపురం పలక మాలక్ష్మి. చల్పాక పట్టం రాంబాబు. చిన్న బోయినపల్లి నల్ల బోయిన నాగార్జున. కొండాయి ఆలం మానస. కోయగూడా ఎల్లాపురం పోరిక సరిత. ముళ్ల కట్ట ఈసం జనార్ధన్. రామన్నగూడెం గద్దల నవీన్. రొయ్యూరు కావేరి అర్జున్. శంకరాజు పల్లి దేవులపల్లి విజయకుమార్. షాప్ పెల్లి రాందేని నరసింహా మూర్తి. శివాపురం జబ్బా సరోజన.లతోపాటు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు సోమ వారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సంబంధిత అధికారులు నూతన ప్రజాప్రతినిధులతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ప్రశాంతంగా, ఉత్సాహభరితంగా ముగిసింది.

## ప్రజల తీర్పుతో చరిత్ర సృష్టించిన గ్రామం..

**తొలి మహిళా ఉపసర్పంచ్ గా దాసరి మంజుల విజయం**

**తుంగతుర్తి, డిసెంబర్ 22,(ప్రజా జ్యోతి):** గ్రామ రాజకీయాల్లో కొత్త అధ్యాయం మొదలైంది. ప్రజల స్పష్టమైన మద్దతుతో దాసరి మంజుల మండల పరిధిలోని వెంపటి గ్రామ చరిత్రలో





మొట్టమొదటి మహిళా ఉపసర్పంచ్‌గా ఎన్నికై రాజకీయంగా కీలక ఘనత సాధించారు. పురుషాధిక్య రాజకీయాలను చెరిపేస్తూ మహిళా నాయకత్వానికి గ్రామ ప్రజలు పెద్ద పీట వేసినట్టు ఈ ఫలితం స్పష్టం చేసింది. ఈ విజయం వెనుక బిజెపి పార్టీ నాయకుల సమన్వయం, కార్యకర్తల కృషి కీలకంగా నిలిచింది. సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మాట్లాడిన ఆమె, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తానని, సర్పంచ్‌తో కలిసి గ్రామాభివృద్ధిని వేగవంతం చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆమెకు అభినందనలు తెలుపుతూ ఇది మహిళా రాజకీయ శక్తికి నిదర్శనమని అన్నారు.

## గ్రామాభివృద్ధే మా ధ్యేయం

**ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయం**

**ప్రమాణ స్వీకారం చేసిన నూతన సర్పంచులు**

**తుంగతుర్తి, డిసెంబర్ 22,(ప్రజా జ్యోతి):** గ్రామ పాలనలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు అధికారికంగా సోమవారం ఆయా గ్రామాల






పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మేరకు వారిచే గ్రామ స్పెషల్ ఆఫీసర్లు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు మాపై ఉంచిన విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయం అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన మా ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదల, తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రతి వార్డుకు సమాన న్యాయం చేస్తూ, ప్రజలతో కలిసి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. యువత, మహిళలు, రైతులు, పేద వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తామని, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో ఆయా గ్రామాల కార్యదర్శులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం

**మునుగోడు, డిసెంబర్, 22, (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని నూతనంగా ప్రజలు భారీ మెజార్టీతోఎన్నుకోబడ్డ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్ వార్డ్ నెంబర్ ప్రమాణ



స్వీకారానికి హాజరైన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు గ్రామాలలో మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని తాగు నీరు రోడ్లు వీధిలైట్లు సంక్షేమ పథకాలు సమర్ధమైన ప్రాధాన్యత ఇస్తానని ప్రతి వాడుకు సమన్యాయం చేస్తూ ప్రజలతో కలిసి నిర్ణయాలు తీసుకోవాలని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షులు పున్నం కైలాస్ నేత, మాజీ బి సి సి బి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి తదితరులు పాల్గొన్నారు

# గ్రామాభివృద్ధే మా ధ్యేయం

**ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయం**

**ప్రమాణ స్వీకారం చేసిన నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు**

**గ్రామాభివృద్ధే లక్ష్యంగా % ప్రజల విశ్వాసానికి వన్నె**

**సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా నూతన గ్రామ పాలకులు**

**గుండాల, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** గ్రామ పాలనలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ గుండాల మండలంలోని పలు గ్రామాల నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. గుండాల, వస్తా కొండూరు, పెద్ద పాడిశాల, అనంతారం, సీతారాంపురం, సుద్దాల మాసాన్ పల్లి తదితర గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గుండాల



గ్రామంలో స్పెషల్ ఆఫీసర్లు ఎంపిడిఓ చండీరాణి, ఎమ్మార్వో హరికృష్ణ, ఎంపిఓ సలీం, గ్రామ కార్యదర్శి మునోహార్ నూతన సర్పంచ్ దేవనబోయిన అయిలయ్యతో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నూతన సర్పంచ్‌లు దేవనబోయిన అయిలయ్య, గడ్డమీది మహెూదయ, కాళి మంజుల వెంకన్న, రణమళ్ళ అనిత శ్రీనివాసరెడ్డి, పెండ్యాల వినోద్ కుమార్, లింగాల అనిల్ కుమార్ గౌడ్, పంగ జయసుధ సతీష్ రెడ్డి మాట్లాడుతూ%ా% గ్రామ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయబోమని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలనే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల మెరుగుదల, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్యుత్ సౌకర్యాలు,



ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రతి



వార్డుకు సమాన న్యాయం చేస్తూ ప్రజలతో కలిసి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. యువత, మహిళలు, రైతులు, పేద వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తామని, గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామాభివృద్ధే మా ధ్యేయం

**తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం**

**నూతన గ్రామ సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన దూదిపాల అశ్విని రాజేందర్రెడ్డి**

**ఉపసర్పంచిగా దూదిపాల మాధవరెడ్డి**

**పీఏ పల్లి, చిలకమర్రి, డిసెంబర్ 22,(ప్రజా జ్యోతి):** గ్రామ పాలనలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు అధికారికంగా సోమవారం పీఏ పల్లి మండలం చిలకమర్రి గ్రామాపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గా దూదిపాల అశ్విని రాజేందర్ రెడ్డి, ఉపసర్పంచిగా దూదిపాల మాధవరెడ్డి మరియు వార్డు సభ్యులతో కలిసి వారిచే గ్రామ స్పెషల్ ఆఫీసర్లు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచు, ఉప సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు మాపై ఉంచిన విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయం అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన మా ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదల, తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రతి వార్డుకు సమాన న్యాయం చేస్తూ, ప్రజలతో కలిసి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. యువత, మహిళలు, రైతులు, పేద వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తామని, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో ఆయా గ్రామాల



కార్యదర్శులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచులకు, వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామ సమస్యలే ప్రధాన లక్ష్యం

**సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఇస్తా**

**దుగ్యల సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆడెపు నగేష్**

**ఉపసర్పంచిగా సుజాత**

గ్రామ పాలనలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు అధికారికంగా సోమవారం పీఏ పల్లి మండలం దుగ్యాల గ్రామాపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గా ఆడెపు నాగేష్, ఉపసర్పంచ్ గా వి. సుజాత మరియు వార్డు సభ్యులతో కలిసి వారిచే గ్రామ స్పెషల్ ఆఫీసర్లు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు మాపై ఉంచిన విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయం అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన మా ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు.



గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదల, తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రతి వార్డుకు సమాన న్యాయం చేస్తూ, ప్రజలతో కలిసి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. యువత, మహిళలు, రైతులు, పేద వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తామని, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో ఆయా గ్రామాల కార్యదర్శులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచులకు, వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామాభివృద్ధే మా ధ్యేయం

**తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం**

**నూతన గ్రామ సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన మెగావత్ కిషన్ నాయక్**

**ఉపసర్పంచిగా మెగావత్ భారతి నాయక్**

**దేవరకొండ,పీఏ పల్లి, డిసెంబర్ 22,(ప్రజా జ్యోతి):** గ్రామ పాలనలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ



నూతనంగా ఎన్నికైన సర్పంచులు అధికారికంగా సోమవారం పీఏ పల్లి మండలం బాలాజీ నగర్ తండా గ్రామాపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గా మెగావత్ కిషన్ నాయక్, ఉ పసర్పంచ్ గా మెగావత్ భారతి నాయక్ మరియు వార్డు సభ్యులుగా (1-10) మెగావత్ అంజలి, మెగావత్ దంజ్య, మెగావత్ శంకర్ నాయక్, మెగావత్ అంజలి, మెగావత్ హోతిరాం నాయక్, మెగావత్ చిట్టి, మెగావత్ రవి నాయక్ , మెగావత్ రమేష్ నాయక్ , ఆంగోతు జయమ్మ లతో కలిపి వారిచే గ్రామ స్పెషల్ ఆఫీసర్లు ఎంపీడీవో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు మాపై ఉంచిన విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయం అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన మా ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదల, తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రతి వార్డుకు సమాన న్యాయం చేస్తూ, ప్రజలతో కలిసి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. యువత, మహిళలు, రైతులు, పేద వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తామని, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో ఆయా గ్రామాల కార్యదర్శులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచులకు, వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

## క్రిష్ణవేణిలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**రామన్నపేట డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ నైపుణ్యాలతో వివిధ రకాల గణిత ప్రయోగాలను



రూపొందించి అందరిని విశేషంగా ఆకట్టుకున్నారు. తమ మేధస్సు కు తగ్గట్టుగా వివిధ గణిత పరిశోధనల నమూనాలు రూపకల్పన చేసి పాఠశాలలో ప్రదర్శనలు చేసి ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, డైరెక్టర్ జె వి ఎన్ ఎస్ మణి, గణిత ఉపాధ్యాయులు కె. లావణ్య, విజయలక్ష్మి, మాధవి, శైలజ, రషీద్ , అలీం ,మల్లేష్, పూనం దాస్, ఉమారాణి, వినోద, కరుణ ,శ్రావణి, శ్వేత, మమత, సంధ్య , ఫారియా , టి. లావణ్య, ఎస్. ఉమారాణి, అనూష, కవిత తదితరులు పాల్గొన్నారు

# గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తా

**మేడారం గ్రామ సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన గొంగడాల వెంకటయ్య: ఉపసర్పంచి గా మామిండ్ల వెంకట్**

**దేవరకొండ , పీఏ పల్లి, డిసెంబర్ 22,(ప్రజా జ్యోతి):** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల



ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు అధికారికంగా సోమవారం పీఏ పల్లి మండలం మేడారం గ్రామాపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గా గొంగడాల వెంకటయ్య, ఉపసర్పంచ్ గా మామిండ్ల వెంకట్ మరియు వార్డు సభ్యులతో కలిసి వారిచే మండల ఎంపీడీవో చేతుల మీదగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తన వంతు కృషి చేస్తానని గ్రామ ప్రజలందరూ సర్పంచ్ కి సహకరించాలని వారు కోరారు అనంతరం నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు మాపై ఉంచిన విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయం అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన మా ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదల, తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రతి వార్డుకు సమాన న్యాయం చేస్తూ, ప్రజలతో కలిసి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. యువత, మహిళలు, రైతులు, పేద వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తామని, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో ఆయా గ్రామాల కార్యదర్శులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచులకు, వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్‌లుగా ప్రమాణ స్వీకారం

- గ్రామ అభివృద్ధిలోకి మొదటి అడుగు
- సర్పంచ్‌గా అప్పాలా గణేష్ - ఉప సర్పంచ్‌గా దార్ల సుశీన్





**ఆర్మూర్,డిసెంబర్ 22(ప్రజాజ్యోతి)** ఆర్మూర్, మండలంగోవింద్ పేట్ గ్రామ లో సర్పంచ్ ఉప సర్పంచ్ వర్డ్ మెంబెర్స్ ప్రమాణ స్వీకారం చేసారు.ప్రభుత్వం నిర యం ప్రకారం ప్రత్యేక అధికారి చేత ప్రమాణ ప్రతులను చదివి భారత రాజ్యాంగం ప్రకారం ఎన్నుకోబడి పదవులను స్వీకరించి ప్రజలకు సేవా చేస్తాం అని గ్రామ పంచాయతీ విధుల నిర్వహణ లోఅందరం కలసి ముందుకెళతాం అని ప్రమాణం చేసారు.మొదట గ్రామ సర్పంచ్ గా 1) అప్పాలా గణేష్,2)ఉపసర్పంచ్ గా దార్ల సుశీన్, వార్డు మెంబర్ల గా 1)మేతరీ గంగాధర్,2)ద్యావతి అరుణ్,3)ద్యావతి పుష్ప 4)మేతరి లక్ష్మి 5)కచ్చకాయల లక్ష్మి 6)పుస్కూర్ గంగా నర్సయ్య 7)కోప్పేల నీతు 8)బేల్దారి జామున9)రావూట్ల గంగాధర్ 11)బొడ్డు ప్రవీణ్ 12)బాస బాలయ్య, వీరు ప్రజలచేత ఎన్నికోబడి పదవులను పొందారు.ఇకనుండి గ్రామ అభివృద్ధి లో మాయొక్క పాలనాను కొనసాగిస్తం అని అధికారికంగా ప్రమాణం చేసారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఆర్ డబ్ల్యూ ఏ ఈ నరేందర్,గ్రామ పంచాయతీ సెక్రెట్రి సుకన్య, తాజా మాజిలు ఉప సర్పంచ్ బి గంగాధర్,ఎంపిటిసి వై రాజ్ కుమార్, పిఏసిఎస్ చైర్మెన్ బి మహిపిల్, మండల్ వైస్ ఎంపిపి ఈ గంగాధర్,గ్రమంలో ని ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది అంగన్వాడీ టీచర్ లు ఫీల్డ్అసిస్టెంట్ ఆశ వర్కర్స్ ప్రజా ప్రతినిధులు నాయకులు గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రమా యువకులు గ్రమా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థులను అభినందించిన ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి




**ఆర్మూర్, డిసెంబర్22 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి బీజేపీ సర్పంచ్ అభ్యర్థుల ప్రమాణ స్వీకారానికి వెళ్ళడం జరిగింది మొదట ముల్లంగి గ్రామ సర్పంచ్ అయిన ధర్మపతి ప్రమాణ స్వీకారానికి హాజరై శాలువాతో సన్మానించి మాట్లాడారు సర్పంచ్ ధర్మపతి గ్రామంలో ఇచ్చిన హామీలు తను నెరవేరుస్తానని బీజేపీ అభ్యర్థులు అధికార పార్టీ కి చెందిన సీనియర్ నాయకులను ఓడించారు అని అన్నారు కల్లెడ సర్పంచ్ ప్రళయ తేజ సుప్రియ. కంఠం సర్పంచ్ సాయినాథ్,సిద్దాపూర్ సర్పంచ్ మహేశ్, మరంపల్లి సర్పంచ్ గంగాధర్,అన్నారం సర్పంచ్ సంజీవ్ వారి గ్రామాలకు వెళ్లి శాలువాతో సన్మానించారు .ప్రభుత్వ పథకాలు అసలైన లబ్ధిదారులకు అందజేసే బాధ్యత సర్పంచులకు ఉంది అని పార్టీలకు అతీతంగా పని చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఆలూరు మండల అధ్యక్షుడు శ్రీకాంత్,నందిపేట్ మండల అధ్యక్షుడు పటేల్ రాజు,డొంకేశ్వర్ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జీవాలకు రోగ నివారణ మందులు



**ఆర్మూర్, డిసెంబర్22 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్, 22.12.2025 తేది నుండి ఈ నెల 31 వరకు ఆర్మూర్ మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. కార్యక్రమంలో భాగంగా పశు వైద్య డక్టర్ లక్కం ప్రభాకర్, ఆర్మూర్ అర్బన్ ప్రాంతం, మామిడిపల్లి లో ఉన్నటువంటి గొర్రెలు మేకలకు వ్యాధులు రాకుండా నట్టల నివారణ మందులను తాగించడం జరిగింది. ఇ కార్యక్రమంలో ఆర్మూర్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జియాఉద్దీన్ పాల్గొన్నారు. అలాగే జిల్లా టెక్నికల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ గంగాధరయ్య కూడా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. నేటి కార్యక్రమంలో జీవాల పెంపకందారులు పాల్గొని తమతమ జీవాలకు నట్టల నివారణ మందులను తాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రాజేశ్వర్, రాధ, దివ్య, నాగార్జున పాల్గొని జీవాలకు నట్టల నివారణ మందులను తాగించడం జరిగింది.అని తెలిపారు.

# గంగారం తండా గ్రామపంచాయతీ బాధ్యతలు చేపట్టిన సర్పంచ్

- అభినందించిన గ్రామాల ప్రజలు
- గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని గ్రామస్తుల సూచన




**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్ ) డిసెంబర్. 22** ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్,,వార్డ్ మెంబార్లు పదవి బాధ్యతను చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ వంతు కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు అసౌకర్యం కలగకుండా నిత్యం అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలను నేరుగా వారికి చేర్చడమే తమ ధ్యేయంగా పథకాలను అమ్మలు వర్చేల చూస్తామని తెలిపారు. గ్రామాలలో వార్డుల వారీగా సమస్యలను సర్పంచ్ల దృష్టికి తీసుకు వచ్చి సమస్య పరిష్కారానికి కృషిచేసి చేస్తానని గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్ అన్నారు అదేవిధంగా ఉప సర్పంచ్ ధూమ నా వంతు కృషి గ్రామ ప్రజలకు అందిస్తానని అన్నారు అలాగే గ్రామ వార్డు మెంబర్లు గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని మా సర్పంచ్ ద్వారా తీర్చుకుంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సుధారాణి మమత గణేష్ బాబులాల్ బుజ్జి గ్రామ పెద్దలు తాజుద్దీన్ గోవర్ధన్ బలరాం అబీబు గణేష్ నాయక్ మోహన్ నాయక్ దేవి నాయక్ అంగన్వాడి టీచర్ శారద ఆశ వర్కర్ జ్యోతి గ్రామ సంఘం సిఏ రాధిక తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే భూపతిరెడ్డి గడ్కోల్ సర్పంచ్ ప్రమాణ స్వీకార మహోత్సవం





**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 22 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ సంద్ర లత శంకర్ ఉప సర్పంచ్ రక్తం సంపత్ రెడ్డి తో పాటు పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఎన్నో కుట్రలు చేసినప్పటికీ 30 శాతం ఓట్లను కూడా దాటలేకపోయాయని విమర్శించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని 140 గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ 60 శాతం ఓట్లతో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని ఘన విజయం సాధించిందన్నారు. మహిళలు, యువకులు, విద్యావంతులు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనపై విశ్వాసం ఉంచి తమ మద్దతు ప్రకటించారని చెప్పారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బోనస్ అందించడంతో పాటు చివరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తోందన్నారు. అలాగే మహిళల అభ్యుదయానికి పావుల వడ్డీకి రుణాలు అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఆనందంగా జీవిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్‌రెడ్డి, ఉమ్మాజీ నరేష్, గొల్ల ఎర్రన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాకారం రవి, మునుపెల్లి సాయిరెడ్డి, శేఖర్‌గౌడ్, నూతనంగా ఎన్నికైన వివిధ గ్రామాల సర్పంచులు నూతన పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు



**ధర్పల్లి డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)** ధర్పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నాడు గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని జరిపారు దీనిలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ప్లేజ్ పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ జ్యోతి విద్యార్థులకు గణిత శాస్త్ర ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ జ్యోతి, డాక్టర్ జి శ్రీనివాస్ రెడ్డి, జి నిహారిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# కొత్త పాలకవర్గం ప్రమాణ స్వీకారం





**సదాశివనగర్ డిసెంబర్22 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలో ఇటీవల ఎన్నికైన నూతన గ్రామపంచాయతీ పాలకవర్గాలు ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. మండలంలోని గ్రామాల్లో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. వారికి పూలదండలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని నూతన పాలకులు పేర్కొన్నారు. ఎన్నికల్లో తమను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, అందరి సహకారంతో గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అరిగే ధర్మతేజ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం: బీర్కూర్‌లో యువతకు శుభోదయం



**బీర్కూర్, బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** బీర్కూర్ గ్రామ పంచాయతీలో నూతనంగా సర్పంచ్‌గా ఎన్నికైన అరిగే ధర్మతేజ శుక్రవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పటివరకు బీర్కూర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్‌లుగా పనిచేసిన వారిలో అతి చిన్న వయసులో సర్పంచ్‌గా ఎన్నికైన వ్యక్తిగా ధర్మతేజ ప్రత్యేక గుర్తింపు సాధించారు.యువకుడైన ధర్మతేజకు గ్రామ ప్రజలు, అభిమానులు, ముఖ్యంగా యువత నుంచి విశేషమైన ఆదరణ లభిస్తోంది. ఆయన సర్పంచ్‌గా ఎన్నిక కావడం గ్రామ రాజకీయాల్లో యువ నాయకత్వానికి శుభారంభంగా ప్రజలు భావిస్తున్నారు. గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, యువతకు అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని ఈ సందర్భంగా ధర్మతేజ తెలిపారు.ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. “యువత ఆశలు, గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా పనిచేస్తా” అని ధర్మతేజ హామీ ఇచ్చారు.అరిగే ధర్మతేజ సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టడంతో బీర్కూర్ గ్రామంలో నూతన ఉత్సాహం, ఆశావహ వాతావరణం నెలకొంది.

# కొలువుదీరిన కొత్త పంచాయతీ పాలకవర్గం




**సదాశివనగర్ డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)** సుమారు రెండేళ్ల సుదీర విరామం తర్వాత గ్రామపంచాయతీలకు నూతన పాలకవర్గాల రాకతో కొత్త కళ సంతరించుకుంది. సదాశివనగర్ మండలంలోని 24 గ్రామపంచాయతీలకు నూతనంగా ఎన్నికైన పంచాయతీ పాలకవర్గాలు అధికారికంగా కొలువుదీరాయి. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులను స్పెషల్ ఆఫీసర్లు ఘనంగా ప్రమాణ స్వీకారం చేయించారు . అనంతరం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొని నూతన పాలకవర్గాలకు పూలదండలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం, త్రాగునీటి సదుపాయాలు, రహదారులు, సంక్షేమ పథకాల అమలే తమ ప్రధాన లక్ష్యమని నూతన సర్పంచులు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని, ప్రజల నమ్మకాన్ని వృథా చేయబోమని వారు స్పష్టం చేశారు. గ్రామాల్లో సమస్యలను పరిష్కరించి, పారదర్శక పాలన అందిస్తామని అన్నారు. బెదాభిప్రాయాలు పక్కన పెట్టి అందరం కలిసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# ప్రజావాణిలో 60 దరఖాస్తులు



**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 22. (ప్రజాజ్యోతి)** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి లో మొత్తం 60 దరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల అనంతరం ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతున్నదని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, డీడబ్ల్యూఓ (డి డబ్ల్యు ఓ), వ్యవసాయం, విద్య, వైద్యం, పెన్షన్ తదితర శాఖలకు సంబంధించిన 60 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, జడ్పీ సీఈఓ చందర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుతీరిన కొత్త సర్పంచులు

- కొత్త పంతాలో అభివృద్ధికి బాటలు - పార్టీలకంటే ప్రజా సమస్యల పట్ల మక్కువతో





**భిక్కనూరు, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)** నూతనంగా ఎన్నికైన సర్పంచులు పదవీ ప్రమాణం చేశారు. భిక్కనూరు మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో ఈనెల 11న జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు ఆయా గ్రామాల్లో సోమవారం పదవి ప్రమాణ స్వీకారం చేశారు. వారిచేత ప్రత్యేక అధికారులు ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం సర్పంచులు లాంఛనంగా బాధ్యతలు స్వీకరించారు. దీంతో ఇప్పటివరకు ఉన్న ప్రత్యేక అధికారుల పాలన ముగిసింది. మండల కేంద్రమైన బిక్కనూరు సర్పంచ్ బల్యాల రేఖ చేత ప్రత్యేక అధికారి మహేష్ గౌడ్ ప్రమాణం చేయించారు. పెద్ద మల్లారెడ్డి లో సాయా గౌడ్, మల్లుపల్లి లో నారాయణ, భాగిర్తపల్లిలో గంగయ్య గారి నరసింహులు, ఇస్సనపల్లిలో మేకల రాములు, కంచర్ల లో గొల్ల అరుణ, అయ్యవారిపల్లి లో జాల సత్యం, కాచాపూర్ లో జ్యోతి, జంగంపల్లిలో శ్రీవాణి, సిద్ధ రామేశ్వర నగర్ లో రాణి, మోటాట్ పల్లి లో గంధం బూదయ్య, ర్యాగట్లపల్లిలో అంకిటి భాగ్యమ్మ, గుజ్జ కుంటలో సంతోష్ రెడ్డి, రామేశ్వర్ పల్లి లో చేపూరి రాణి,అంతంపల్లిలో మంజుల, బస్వాపూర్ లో తుడుం పద్మ, లక్ష్మీ దేవునిపల్లిలో లింగారెడ్డి, తిప్పాపూర్ లో లింగారెడ్డి లు సర్పంచులుగా మరియు ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలను చేపట్టడం జరిగింది.

# హామీలన్నీ నెరవేరుస్తా

- అప్పాజీ పల్లి సర్పంచ్ వెంకట్ గౌడ్ ( గజినీ ) కొలువుదిరిన కొత్త పాలకవర్గం






**కొల్చారం (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 22 :** ఎన్నిక ముందు గ్రామానికి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని నూతన సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ ) స్పష్టం చేశారు. సోమవారం అప్పాజీ పల్లి గ్రామ పంచాయతీ కొత్త పాలక వర్గం కొలువుదిరింది. ప్రత్యే కాధికారి ఎఈ శుష్మ పాలక వర్గం తో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ గజినీ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ బిల్లులతో సంబంధం లేకుండా గ్రామం లో అభివృద్ధి కార్యక్రమాలు చెప్పాదుతానన్నారు. నూతన సంవత్సరం లోగా వార్డు లన్నింటిలో ఎల్ ఈ డి బల్బులు పెట్టి స్తానన్నారు.గ్రామాన్ని అన్నింటిలో ముందుంచుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చలం నర్సిములు, వార్డు సభ్యులు నర్సిములు, సావిత్రి, రామాంజం, సుశీల, శేకులు,కార్య దర్శి పణిందర్, నాయకులు పహాడ్ పాషా, వీరేశం, సురేష్, యాదగిరి, పాండు,తదితరులు ఉన్నారు.

# గ్రామాభివృద్దే లక్ష్యం వెంకటాపూర్ సర్పంచ్

కన్నెబోయిన సుజాత శేకులు కొలువుదిరిన కొత్త పాలకవర్గం




**కొల్చారం (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 22 :** ఎన్నిక ముందు గ్రామానికి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని నూతన సర్పంచ్ సర్పంచ్ కన్నెబోయిన సుజాత శేకులు స్పష్టం చేశారు. సోమవారం వెంకటాపూర్ గ్రామ పంచాయతీ కొత్త పాలక వర్గం కొలువుదిరింది.ఎన్నికల అధికారి వై కృష్ణ పాలక వర్గం తో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా నూతన సుజాత శేకులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యం గా అభివృద్ధి కార్యక్రమాలు చెప్పాదుతానన్నారు.గ్రామ సమస్యలు పరిష్కరించ డంలో ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దోళ సత్యనారాయణ, వార్డు సభ్యులు గంగయోళ్ల మణెమ్మ, పెద్దోళ్ల రామమ్మ, దాడి దుర్గయ్య, పెద్దోళ్ల సంతోష, దూడి హరిత, కన్నీవోయిన మధుసూదన్, ఎల్లయోళ్ల ఏషమ్మ, కార్యదర్శి సంధ్య, మాజీ సర్పంచ్ నెల్లి కిష్టయ్య, నరిములు మహేష్, తదితరులు ఉన్నారు.

# అధికారికంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్-ఉప సర్పంచ్




**వెల్దుర్తి ప్రజా జ్యోతి డిసెంబర్ 22** వెల్దుర్తి మండల కేంద్రంలోని వెల్దుర్తి గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్లు సోమవారం తహసిల్దార్ శ్రీనివాస్, గ్రామపంచాయతీ సెక్రటరీ బలరామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామపంచాయతి కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ దండెం ఆదర్శ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రతి వార్డుకు సమాన న్యాయం చేకూర్చే విధంగా పనిచేస్తానని తెలిపారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఉప సర్పంచ్ కమ్మరి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సర్పంచ్‌తో సమన్వయంగా పనిచేస్తూ గ్రామాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొని నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.

# వెల్దుర్తి గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ ఘన విజయం

- ఉపసర్పంచిగా కమ్మరి శ్రావణ్ ఎన్నిక - పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం



**వెల్దుర్తి ప్రజా జ్యోతి డిసెంబర్ 22** గాండీవం:వెల్దుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కమ్మరి శ్రావణ్ ఘన విజయం సాధించారు. ఉపసర్పంచిగా ఎన్నికైన శ్రావణ్‌కు బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు శాఖాహారం శ్రీనివాస్ గౌడ్ మరియు బిఆర్ఎస్ మండల నాయకుడు కొత్త గంగాధర్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో కుమ్మరి శ్రావణ్ కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆశయాలను ప్రజల మధ్యకు తీసుకెళ్లడంలో ఆయన సమర్థవంతంగా పనిచేస్తారని అన్నారు.గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఉపసర్పంచిగా శ్రావణ్ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తారని పేర్కొన్నారు. ఈ ఎన్నికతో వెల్దుర్తి గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ మరింత బలపడిందని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఉపసర్పంచిగా ఎన్నికైన కుమ్మరి శ్రావణ్‌కు అభినందనలు తెలిపారు.

# అధికారికంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్




**రేగోడ్ ప్రజా జ్యోతి (డిసెంబర్ 22)** రేగోడ్ మండల కేంద్రంలోని రేగోడ్ గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌ల,వార్డ్ మెంబర్ ల ప్రమాణ స్వీకారం సోమవారం తహసిల్దార్ దత్త రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామపంచాయతి కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ పర్వీన్ సుల్తానా చోటు మియా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రతి వార్డుకు సమాన న్యాయం చేకూర్చే విధంగా పనిచేస్తానని తెలిపారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరంఉప సర్పంచ్ దుద్యాల ధనలక్ష్మి మల్లికార్జున్ మాట్లాడుతూ సర్పంచ్‌తో సమన్వయంగా పనిచేస్తూ గ్రామాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొని నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.

# 77వ గణతంత్ర వేడుకలకు ఆర్‌విఎం విద్యార్థి భీమ్ భరత్

- గణతంత్ర వేడుకల్లో తెలంగాణ ఔనత్యాన్ని చాటాలి
- ఆర్వీఎం చైర్మన్ యాకయ్య






**ములుగు, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):-** 26జనవరి2026 నాడు ఢిల్లీలో జరిగే 77వ గణతంత్ర వేడుకల్లో పాల్గొనడానికి తెలంగాణలోని సిద్దిపేట జిల్లా ములుగు మండలం లక్ష్మక్క పల్లి సమీపంలో గల ఆర్వీఎం కళాశాల, పరిశోధన సంస్థ లో చదువుకునే భీమ్ భరత్ (2022వ బ్యాచుకు చెందిన)ఎంపిక కావడం సంతోషాన్ని కలిగించిందని ఆర్ వి ఎం చైర్మన్ డాక్టర్ యాకయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలోని పఠాన్ జిల్లాలో హేమచంద్ర నారాయణ నార్త్ స్టేట్ గుజరాత్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన వివిధ పరీక్షలలో పాల్గొని విజయం సాధించి,స్క్రీనింగ్ ఎదుర్కొని ఆలిండియా సెలక్షన్లో ప్రథమ స్థానం సంపాదించుకున్న బీమ్ భరత్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుండి నేటి వరకు (11 సంవత్సరాల లో) ఎన్ఎస్ఎస్ పరేడ్ లో ఎన్ఎస్ఎస్ తరఫున మార్చి ఫాస్ట్ లో పాల్గొంటాడనీ, గత 11 సంవత్సరాల లో ఇప్పటివరకు తెలంగాణ నుండి ఎవరు పాల్గొనక పోవడం ఈ సంవత్సరం ఆర్ వి ఎం కళాశాల నుండి ఎన్నికైన మొదటి విద్యార్థి భీమ్ భరత్ కాగా ఆర్వీఎం కళాశాలకు ఎంతో గర్వకారణమని ఆయన కొనియాడారు. వచ్చే సంవత్సరం జనవరి 26వ తేదీన జరిగే 77వ గణతంత్ర వేడుకల్లో ఢిల్లీ పరేడ్లో పాల్గొని తెలంగాణ ఖ్యాతిని అందరికీ తెలియపరచడం ఎంతో గర్వంగా ఉందన్నారు. అంతేకాకుండా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, దేశ ప్రముఖ నాయకులను కలిసే అవకాశం లభించినందుకు ఆర్ వి ఎం కళాశాల తరఫున గర్విస్తున్నామన్నారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ ను కాళోజీ నారాయణరావు వైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ రమేష్ రెడ్డి, ఆర్ వి ఎం కళాశాల డాక్టర్ పి ఆర్ రాజేందర్, డీన్ శ్రావణ్ కుమార్,డైరెక్టర్ డాక్టర్ గోపిక ృష ,సీఈవో శ్రీనివాసరావు, యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరరావు భీమ్ భరత్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## కాకతీయ హైస్కూల్‌లో

# ఎన్జీసీ వేస్టేజ్ టు యూస్ ఎగ్జిబిషన్

- విద్యార్థుల స ృజనకు డీఈవో ప్రశంసలు





**సిద్దిపేట, డిసెంబర్ 22, (ప్రజా జ్యోతి):** పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు వ్యర్థాలను ఎలా ఉపయోగించుకోవాలని తెలుసుకోవడం అభినందనీయమని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ హైస్కూల్‌లో నేషనల్ గ్రీన్ కార్ప్ ఆధ్వర్యంలో వేస్టేజ్ టూ యూజు అంశంపై ప్రత్యేక ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి ఈ. శ్రీనివాసరెడ్డి, మండల విద్యాధికారి రాజా ప్రభాకర్ రెడ్డి లు హాజరయ్యారు. ఎగ్జిబిషన్‌ను సందర్శించిన డీఈవో శ్రీనివాసరెడ్డి విద్యార్థులు వ్యర్థ పదార్థాలతో స ృజనాత్మకంగా తయారు చేసిన వివిధ నమూనాలను ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థులను ప్రశ్నిస్తూ వారి ఆలోచన విధానాన్ని, ఉపయోగకతను తెలుసుకున్నారు.ఈ సందరరేగా డీఈవో మాట్లాడుతూ కాకతీయ హైస్కూల్ విద్యార్థులు తయారు చేసిన పేపర్ బ్యాగులు, పర్యావరణహిత ఇస్రో మోడల్, వెండ్ చైన్, బెడ్ లాంప్, డివిజిబిలిటీ రూల్స్ మోడల్, మెజర్మెంట్ పార్క్ ఏరియా, తులసి కుండి, మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్ గిటార్, వాటర్ క్లీనర్ వంటి అనేక ఎగ్జిబిట్లు ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు. వ్యర్థాలను ఉపయోగకరమైన వస్తువులుగా మార్చడం విద్యార్థుల స ృజనాత్మకతకు నిదర్శనమని ప్రశంసించారు.అదుతేంగా ఎగ్జిబిట్లు రూపొందించిన విద్యార్థులను అభినందించి సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. పాఠశాల మేనేజ్‌మెంట్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ, విద్యార్థుల స ృజనాత్మకతను వెలికి తీస్తున్న ఉపాధ్యాయుల సేవలు ప్రశంసనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్జీసీ కోఆర్డినేటర్ రాజశేఖర్, పవన్ కుమార్, పాఠశాల కరస్పాండెంట్ జగ్గు మల్లారెడ్డి, ప్రిన్సిపాల్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

- అభివ ృద్ధి చేయడమే నా లక్ష్యం - మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు



**దుబ్బాక ప్రతినిధి , డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి)** ఆలయాల అభివ ృద్ధికి సంఘాల తోడ్పడకు తన వంతు క ృషి ఎల్లప్పుడూ ఉంటుందని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అన్నారు. సోమవారం రోజున హైదరాబాద్లోని ఎంపీ రఘునందన్ రావు స్వగ ృహంలో దుబ్బాక మండలం చీకోడు గ్రామానికి చెందిన విశ్వకర్మ సంఘం అధ్యక్షులు సంగోజు లింగం చారి , బ్రహ్మంగారి ఆలయం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ఎంపీ రఘునందన్ రావుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందరరేగా రఘునందన్ రావు మాట్లాడుతూ.... త్వరలోనే విశ్వకర్మల కోసం బ్రహ్మంగారి ఆలయ నిర్మాణానికి తన వంతు క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం చీకోడు విశ్వకర్మ సంగం అధ్యక్షులు సంగోజు లింగం చారి మాట్లాడుతూ... అడగగానే ఆలయ అభివ ృద్ధికి క ృషి చేస్తానని ఎంపీ రఘునందన్ రావు అనడం చాలా సంతోషకరంగా ఉందని వారికి విశ్వకర్మల తరపున ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి అమ ృత నవీన్ చారి, ఉపాధ్యక్షులు సుదర్శన్ చారి , సంఘ సభ్యులు కుమార చారి, శ్రీనివాస్ చారి, బలరాం చారి, లక్ష్మీనారాయణ చారి, ఆంజనేయ చారి , నాగరాజ్ చారి, మరియు దుబ్బాక బిజెపి ప్రధాన కార్యదర్శి వడ్ల భరత్ చారి పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

- జడ్‌పిఎచ్ఎస్ పాఠశాల మాజీ చేర్మెన్



**కొమురవెల్లి, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి ):-** కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన పాశం బుధమ్మ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మ ృతి చెందారు. విషయం తెలుసుకున్న స్వాములపల్లి కనకచారి, జడ్పీహెచ్ఎస్ పాఠశాల మాజీ చైర్మన్, మ ృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.5,000/-ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందరరేగా స్వాములపల్లి కనకచారి మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన పాశం బుధమ్మ మరణం తనను ఎంతో కలచివేసిందని, విషయం తెలిసిన వెంటనే తన వంతు సాయంగా కుటుంబానికి సహాయం అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఇలాంటి కష్టసమయాల్లో నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి గ్రామ యువకులు, మ ృతురాలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నను దర్శించుకున్న

# ఎమ్ ఎల్ సి మల కొమురయ్య




**కొమురవెల్లి, డిసెంబర్ 22:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయానికి మల కొమురయ్య ఎంఎల్‌సీ కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదం, శేష వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ టి.వెంకటేశ్, పర్యవేక్షకులు చంద్రశేఖర్, ఆలయం ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ముఖ్య అర్చకులు ఆంజనేయులు తో పాటు ఇతర అర్చకులు పాల్గొన్నారు. అనంతరం మల కొమురయ్య ఎంఎల్‌సీ ఆలయంలో శాశ్వత అన్నదాన కార్యక్రమానికి మద్దతుగా రూ.1,00,116/- (లక్ష రూపాయలు ఒక వంద పదహారు రూపాయలు) విరాళంగా అందజేశారు.

## అట్టహాసంగా కొలువుతీరిన

# పంచాయతీ పాలకవర్గాలు

**కొండపాక, డిసెంబరు 22 (ప్రజా జ్యోతి):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలు సోమవారం అట్టహాసంగా కొలువుదీరాయి. మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీల వద్ద సర్పంచులు, వార్డు సభ్యులు పండగ వాతావరణంలో ప్రమాణ స్వీకారోత్సవాలు నిర్వహించారు. కేటాయించిన అధికారులు నూతన పాలకవర్గాలతో ప్రమాణస్వీకారం చేయించారు. బందారం గ్రామంలో కొలుపుల గంగాధర్, వెలికట్టలో మానస, రవీంద్రనగర్‌లో కవిత, తిమ్మారెడ్డిపల్లిలో కొయ్యడ వెంకటేష్‌తో పాటు దుద్దెడ, దర్గా, అంకిరెడ్డిపల్లి, కొండపాక, మర్పడగాండ్ల తదితర గ్రామాల్లో కొత్త పాలకవర్గాలు ఏర్పడ్డాయి. ప్రమాణస్వీకారం అనంతరం తొలి సమావేశం నిర్వహించి రిజిస్టర్లలో సంతకాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచుల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొని కొత్త పాలకవర్గాలకు శుభాకాంక్షలు తెలిపారు.

# కొలువుదీరిన కొత్త పాలకవర్గం





**కొండపాక, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన కుకునూర్‌పల్లి మండలంలోని కొత్త పాలకవర్గాలు సోమవారం ఘనంగా కొలువుదీరాయి. మండల పరిధిలోని 14 గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందరరేగా నూతన పాలకులు మాట్లాడుతూ గ్రామాల అభివ ృద్ధి, పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. కుకునూర్‌పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కుకునూర్ గ్రామ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఎమ్మెల్సీ వంటేర్ యాదవ్ రెడ్డి బూరుగుపల్లి ప్రతాపరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. దీవి రవీందర్ పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన సర్పంచులను సన్మానించిన మాజీ కౌన్సిలర్ తాహెర్ అలీ



**పరిగి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలంలోని రంగాపూర్, ఇబ్రహీంపూర్ గ్రామాల్లో ఇటీవల నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించారు. రంగాపూర్ గ్రామం నుంచి కరణం మందాకిని అరవింద్ రావు, ఇబ్రహీంపూర్ గ్రామం నుంచి బూరుగు ఆశప్ప సర్పంచ్, ముజఫర్ (బాబా) ఉప సర్పంచ్‌గా విజయకేతనం ఎగురవేసి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులను పరిగి మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిగి మండలం బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా నిలుస్తోందని అన్నారు. ప్రజల నమ్మకంతోనే పార్టీ అభ్యర్థులు విజయం సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ బషీర్, అక్బర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి ఎకో అర్బన్ పార్కు వద్ద భారీ వాహనాల బీభత్సం






### వరుస ప్రమాదాలతో పర్యాటకుల భద్రతకు ముప్పు

**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 22( ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా అనంతగిరి నంది ఘాట్ సమీపంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న ఎకో అర్బన్ పార్కు వద్ద ఘాట్ రోడ్డుపై వచ్చే భారీ వాహనాల వల్ల ప్రమాదాలు ఆగడం లేదు. భారీ వాహనాలకు నిషేధం ఉన్నప్పటికీ ఘాట్ రోడ్డు గుండా లోడుతో వాహనాలు ప్రయాణించడంతో పర్యాటకుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోంది. ఫారెస్ట్ ఎంట్రెన్స్ వద్ద భారీ వాహనాల ప్రవేశం లేదని సూచించే బోర్డులు, భారీకేడ్లు ఉన్నా వాహనదారులు వాటిని లెక్కచేయడం లేదు. గుట్ట దిగే సమయంలో బ్రేకులు ఫెయిల్ కావడంతో వాహనాలు అదుపుతప్పి నేరుగా అర్బన్ పార్కు ఎంట్రెన్స్ గోడ వైపు దూసుకెళున్నాయి. వారం రోజుల క్రితం ఆయిల్ లోడుతో వెళ్తున్న లారీ పార్కు గోడను ఢీకొని కూల్చివేయగా, అక్కడున్న పర్యాటకులు తృటిలో తప్పించుకున్నారు. తాజాగా ఆదివారం ఉదయం బిస్కెట్ల లోడుతో వెళున్న మరో భారీ వాహనం పార్కు ముందు ఏర్పాటు చేసిన మట్టి దిబ్బలను ఢీకొని ఆగిపోయింది. మట్టి దిబ్బలు లేకుంటే మరింత భారీ ప్రమాదం జరిగేదని స్థానికులు పేర్కొంటున్నారు.

ఇలాంటి ఘటనలు పునరావృతమవుతుండటంతో అనంతగిరి అందాలను చూడడానికి వచ్చే పర్యాటకుల్లో భయం నెలకొంది. ఘాట్ రోడ్డుపై భారీ వాహనాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని, పర్యాటకుల రక్షణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అటవీ శాఖ అధికారులను ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం






**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 22 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొంది.. నేడు పదవి బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ జంబుల రజిత, నరసింహులు ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ, శ్రీనివాసులు ఉప సర్పంచ్‌గా 2.వ వార్డ్ జోగు అలవేలమ్మ 3.వ వార్డ్ కటికే యాదిలాల్, 4.వ వార్డ్ పెంటమ్మ 5.వ వార్డ్ జంబుల మంజుల,6.వ వార్డ్ ఎడ్ల రాజేశ్వరి,7.వ వార్డ్ కర్నే రాములు,8.వ వార్డ్ కావలి కురుమూర్తి,9.వ వార్డ్ జోగు వెంకటమ్మ,10.వ వార్డ్ పెంటల చెన్నయ్య ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన వారందరికీ శుభాభినందనలు తెలియజేశారు.ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న గ్రామపంచాయతీ సెక్రెటరీ సురేందర్,మాజీ సర్పంచ్ సుర్క రాములు,మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి అనంతయ్య,చంద్రకాంత్ రెడ్డి,కొత్తపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎడ్ల మన్యం చౌడాపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పెంటల చెన్నయ్య,ఏవో నర్సింలు,పల్లె మౌని హనుమంతు,జంబుల రఘు,గోటూర్ వెంకటయ్య, కర్నే రాములు,కర్నే శీను, కృష్ణాజి,అంగన్వాడి టీచర్ పుష్పలత,ఆశ వర్కర్ కమలమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ యువకులు యువజన సంఘం నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత నిచ్చి పరిష్కరించాలి



### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి డిసెంబర్ 22(ప్రజాజ్యోతి) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ సుదీర్, ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచ కుండా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా లో ఉండే రైతులు వారి పొలానికి సంబందించి కావలసినంత యూరియాను మొబైల్ యాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చని, ఇట్టి విషయమై మండలాల్లో పి ఎస్ లు, జిపిఓలు, వ్యవసాయ విస్తరణ అధికారులు అందరు రైతులకు అవగాహనా కల్పించాలని సూచించారు. మీకు ఎంత పొలం ఉంది, ఎంత యూరియా అవసరమవుతుంది, పట్టా దారు పాస్ పుస్తకం ద్వారాయాప్‌లో బుక్ చేసుకోవచ్చన్నారు. వివిధ శాఖల సమన్వయంతో అవగాహనా కల్పించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ఈవీఎం గోడౌన్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 22(ప్రజాజ్యోతి) :** జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో ఉన్న ఏఎంసీ ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారం పరిశీలించారు. ఆయనతో పాటు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ పాల్గొన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ సీల్ ను తెరిచి ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు మరియు ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరును కలెక్టర్ తనిఖీ చేసి, అవి నిరంతరం పనిచేసేలా చూడాలని ఆదేశించారు. కొడంగల్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలను తహసీల్దార్ కార్యాలయంలోని గోడౌన్ కు తరలిస్తామని తెలిపారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఆర్డీఓ వాసు చంద్ర, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నెమత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత శాస్త్ర వారోత్సవాలు...





**బాలాపూర్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** విద్యార్థులు మేధాశక్తికి పదును పెట్టి ఆర్యభట్ట, భాస్కర శ్రీనివాస్ రామానుజన్, శకుంతలా దేవి లాగా భావితరాలకు ఆదర్శంగా నిలబడేలా తయారు కావాలని లార్డ్స్ స్కూల్ సంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బడంగ్పేట్ లార్డ్స్ స్కూల్ ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించి గణిత శాస్త్రం వారోత్సవాలకు వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తమ నైపుణ్యాలతో విశయంశంగా ఉన్న గణిత శాస్త్రాన్ని వివిధ మోడల్స్ లను ఫ్లాష్ కార్డు, వర్కింగ్ నమూనాలను తయారుచేసి ప్రదర్శించిన దృశ్యాలని తిలకించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు అంతర్లీనంగా ఉన్న సృజనాత్మకతను బయటకు వచ్చేలా ప్రదర్శించిన తీరు మమ్ములను కట్టిపడేసిందన్నారు. విద్యార్థుల తమ విద్యార్థి దశలో ఉన్న అనుకూల అంశాలను కూడిస్తూ ప్రతికూల అంశాలను తీసివేస్తూ జీవిత అనుభవాలతో అంశాలను గురించి కొంటూ మన ముందు వస్తున్న జయ అపజయాలను భావించుకుంటూ గమ్యం అనే భాగఫలాన్ని చేరుకొని ఉపాధ్యాయుల బోధనలను తమ శక్తిగా మలుచుకొని ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు, కన్నా తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చి దేశం గర్వించేలా ఎదగలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపల్ రామిడి సంతోష్, ఇంచార్జ్ రేఖ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పోరెడ్డి లక్ష్మారెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి....




**బాలాపూర్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** మహేశ్వరం నియోజకవర్గం మీరు పెట్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెల్లగూడ గ్రామానికి చెందిన పోరెడ్డి లక్ష్మారెడ్డి సోమవారం తెల్లవారుజామున మరణించిన విషయం తెలుసుకున్న మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆయన నివాసానికి చేరుకుని మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మారెడ్డి కుమారులు పోరెడ్డి రాజేందర్ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి తో మాట్లాడి అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని ఓదార్చి తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్స్ అర్కల భూపాల్ రెడ్డి,బొక్క రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ప్రజలు ఓట్లేసి గెలిపించారు - నిరంతరం అందుబాటులో ఉంటాం..



### సర్పంచ్ బొల్లారం నివేదిత ఇంద్రసేనారెడ్డి





**శంకర్ పల్లి డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** శంకర్పల్లి మండల పరిధిలోని శేరిగూడ గ్రామంలో ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించారు.. వారికి నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం శాయశక్తుల కృషి చేస్తామని శేరిగూడ నూతన గ్రామ సర్పంచ్ బొల్లారం నివేదిత ఇంద్రసేనారెడ్డి తెలిపారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి గిరిరాజ్ గ్రామ సర్పంచ్ బొల్లారం నివేదిత ఉపసర్పంచ్ మాధవి, వార్డ్ మెంబర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. తదనంతరం వారు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శేరి గూడెం గ్రామపంచాయతీ ఎన్నికలు ఈనెల 14వ తేదీన నిర్వహించారని ఓట్ల లెక్కింపు కూడా అదే రోజు జరిగిందని తెలిపారు. కాగా ఎన్నికలలో అవకతవకలు జరిగాయని, పోలింగ్ అధికారి రిగ్గింగ్ ఒక పాల్పడిందని ఓడిపోయిన అభ్యర్థులు ఎన్నికల ప్రధాన అధికారికి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో పాటు చేవెళ్లలోని జిల్లా కోర్టు, హైకోర్టుకు వెళ్లిన విషయం తెలిసిందే. కాగా ఎన్నికలలో పోలింగ్ నిర్వహించే అధికారులను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నియమించడం జరగదని అధికారులే ఎన్నికల అధికారులను నియమిస్తారని ఆమె తన కు బంధువు అని తనకు అనుకూలంగా ఓట్లు వేసిందని ఓడిపోయిన అభ్యర్థులు ఆరోపించడం అవాస్తవమని పేర్కొన్నారు. పోలింగ్ రోజున ఎన్నికలు నిర్వహించే సమయంలో పోలింగ్ అధికారి సిబ్బందితో పాటు ఏజెంట్లు కూడా ఉంటారని ఒకవేళ రిగ్గింగ్ జరిగితే ఏజెంట్లు అభ్యంతరం ఎందుకు చెప్పలేదని ఆమె ప్రశ్నించారు. పోలింగ్ అధికారిగా వచ్చిన అధికారి తమకు బంధువు కాబట్టి తమ గెలుపుకు ఆమెని కారణమని తమ గెలుపును జీర్ణించుకోలేని ఓడిపోయిన అభ్యర్థులు తమపై అనవసరమైన ఆరోపణలు చేస్తూ పత్రికలలో ఇష్టమైన విధంగా వార్తలు రాయించుకోవడం అభ్యంతరకరంగా ఉందని పేర్కొన్నారు. తాము ఏ పార్టీకి సంబంధించిన వ్యక్తులను కామని, గతంలో తన భర్త ఉపసర్పంచ్‌గా ప్రజలకు సేవ చేశాడని, ప్రస్తుతం తమ గ్రామం జనరల్ మహిళకు కేటాయించడంతో తాను సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేశానని ఆమె తెలిపారు. పత్రికల వారు కూడా నిజాలు వ్రాయాలని, పోలింగ్ అధికారిగా పాల్గొన్న వ్యక్తి తమకు బంధువు అనే నెపంతో ఆరోపణలు చేస్తూ నిందలు తనపై మోపుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో తాను సర్పంచ్‌గా గెలిచానని ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. ఓడిపోయిన అభ్యర్థులు తన గెలుపును జీర్ణించుకోలేక తనపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని ఆరోపణలు అవాస్తమని ఆమె ఖండించారు. వారు కోర్టును ఆశ్రయించినందున కోర్టు ఆదేశాల మేరకు తాను వ్యవహరిస్తానని స్పష్టం చేశారు. పోలింగ్ అధికారిగా పాల్గొన్న వ్యక్తి గదిలో ఏడవ వార్డు ఎనిమిదో వార్డు మెంబర్లు వారి మద్దతుదారులు గెలిచారని ఆమె స్పష్టం చేశారు. గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జా చేయడంతో పాటు ఇరిగేషన్ శాఖకు చెందిన భూమి, లావుని పట్టాలు కూడా వారు కబ్జా చేశారని వారి కబ్జా వివరాలు కూడా త్వరలో అధికారులకు ఫిర్యాదు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తాను కోరుతానని స్పష్టం చేశారు, ఈ సందర్భంగా కార్యక్రమంలో గ్రామ ప్రజలు శ్రేయోభిలాషులు మాజీ ప్రజా ప్రతినిధులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసిపి వెంకట్ రమణ చైన్ మెన్ మోహన్ విధులపై నిర్లక్ష్యం

### - ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ ప్రశాంతికి ఫిర్యాదు





**శేరిలింగంపల్లి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి సర్కిల్ 20 లో ఏసీపీ వెంకటరమణ చైన్ మెన్ మోహన్‌లు విధుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించడం గురించి, భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతున్న వైనం సోమవారం ప్రజావాణిలో సర్కిల్ 20లో ఏసిపి వెంకటరమణ, చైన్ మెన్ మోహన్ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఫిర్యాదులను చెత్తబుట్టలో వేస్తున్నటువంటి దానిపైన ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి మేడం కి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది ఏసీబీ వెంకటరమణ ఆయన ఇష్టం వచ్చిన అక్రమ భవనాలను సీజ్ చేసి అతని మర్యాదలు అతనికి అందగానే మళ్లీ అక్కడ తొంగి చూడడు ఇక్కడ ముఖ్యంగా చెప్పుకోవాల్సిన విషయం చైన్ మెన్ మోహన్ ఇతని విధి నిర్వహణ ఏమిటంటే ఎక్కడైతే అనుమతులు లేకుండా అక్రమ భవనాలు ఉన్నాయో వాటిని ఉన్నత అధికారులకు తెలియపరచడం కానీ ఇతను ఎసిపి తో మాట్లాడి అక్రమ భవనాల పైన ఎలాంటి చర్య తీసుకోకుండా భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతున్నాడని ప్రజలు అనుకుంటున్నారు కావున ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే విధుల పట్ల నిర్లక్ష్యం వహించే ఏసీపీ వెంకటరమణ చైన్ మెన్ మోహన్ ల పైన చర్యలు తీసుకుంటూ అక్రమ కట్టడాల పైన కూడా చర్య తీసుకోగలరని నిరంతరం ప్రజల కోసం పోరాటం చేసే మీ మిద్దెల మల్లారెడ్డి కోరారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు బిఆర్ఎస్, బీజేపీ నాయకుల రాజకీయం సరిపోవటం లేదు

### - అవినీతి కేసుల నుంచి బయటపడటం కోసం బిజెపితో దోస్తీ - బిఆర్ఎస్ పార్టీ ఇప్పట్లో నిలబడే పరిస్థితిలో లేదు - కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదే శివ చౌదరి



**కూకట్ పల్లి, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు టిఆర్ఎస్ బిజెపి నాయకుల రాజకీయం సరిపోవట్లేదని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదే శివ చౌదరి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా శివ చౌదరి మాట్లాడుతూ ఆదివారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బయటకు వచ్చి ఫామ్ హౌస్ వదిలేస్తాను, ప్రజా సమస్యలపై పోరాడుతాను ప్రభుత్వం నిద్రపోతుంది అంటూ ప్రసంగం మొదలుపెట్టడం విడ్డూరంగా ఉంది అని అన్నారు. బిఆర్ఎస్ నాయకుల అవగాహన లేని ఆధిపత్య పోరు, కుటుంబ గొడవలు కారణంగా బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి ఆగమ్య గోచారంగా మారిందని, ఆరోగ్యం సహకరించకపోయిన తప్పని పరిస్థితిలో కెసిఆర్ బయటికి వచ్చాడు అని అన్నారు. నీళ్లు, నిధులు, నియమకలాంటు ఉద్యమం మొదలుపెట్టిన కెసిఆర్ టిఆర్ఎస్/బిఆర్ఎస్ పార్టీ నీరుగారిపోయిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ నాయకులు ప్రతి స్కీమ్లో నిలువు దోపిడిచేసి వారి అవినీతి మరకలు బహిర్గతమవుతున్నాయని తెలిపారు. వారి అవినీతి నుంచి బయటపడటానికి కనీసం 20 సంవత్సరాలు సమయం పడుతుందని, డైరెక్ట్ గా కేసీఆర్ కూతురు, అల్లుడు ,కొడుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు పార్టీ అవినీతిని మరకలను బహిర్గతం చేయటం వలన వారి అవినీతి ఏ స్థాయిలో ఉందో ప్రజలందరికి అర్థం అయిందని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ ఇప్పట్లో నిలబడే పరిస్థితి లేదని, అవినీతి కేసుల నుంచి బయటపడటం కోసం బిజెపితో దోస్తీ కట్టిన ప్రజల నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బిఆర్ఎస్ నాయకుల అవినీతి మొత్తం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్కిస్తారని అన్నారు. బిఆర్ఎస్ వారు ఎంత "మేకపోతు గాంభీర్యం" ప్రదర్శించిన లాభం లేదని, ఏది ఏమైనాప్పటికీ, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరో 20 సంవత్సరాలు అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



**బాలానగర్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో చోటు చేసుకుంది. బాలానగర్ సీఐ నర్సింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం. బాలానగర్ డివిజన్ పరధిలోని బిజెర్ నగర్ ఏరియాలో నివాసముంటున్న బేతి చక్రపాణి (73), అనే వ్యక్తి వృత్తి పరంగా విశ్రాంతి ఉద్యోగి నివాసమంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ నెల 9వ తేదీన పని నిమత్తం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రంగారెడ్డి నగర్ వద్ద ఓ కుక్క అడ్డురవడంతో వాహనం అదుపు తప్పి క్రింద పడడం జరిగింది. దీంతో అతడికి తీవ్ర గాయాలు కావడంతో ప్రథమ చికిత్స నిమిత్తం పల్స్ హాస్పిటల్ కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం మల్లారెడ్డి హాస్పిటల్ కు తరలించి చికిత్సను అందించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఈ మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో చిన్న కుమారుడు బేతి శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ నర్సింహా రాజు వివరించారు.

## రాష్ట్ర స్థాయిలో కోరుట్ల తహసిల్దార్ కృష్ణ చైతన్య కు కీలక బాధ్యత

- రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా కృష్ణ చైతన్య ఎన్నిక
- సమర్థమంతమైన సేవలతో గుర్తింపు పొందిన అధికారి

కోరుట్ల, డిసెంబర్ 22 ప్రజాజ్యోతి
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా కోరుట్ల తహశీల్దార్ కృష్ణ చైతన్య ఎన్నిక కావడం హర్షణీయమని పలువురు అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కీలకమైన ఈ బాధ్యతకు శ్రీ కృష్ణ చైతన్య ఎంపిక కావడం కోరుట్లకు గర్వకారణంగా మారింది.రెవెన్యూ శాఖలో సమర్థవంతమైన సేవలు, ప్రజా సమస్యలపై



స్పష్టమైన అవగాహనతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న అధికారిగా కృష్ణ చైతన్య కి మంచి గుర్తింపు పొందారని సహచరులు పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడం ద్వారా రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మరింత బలంగా పోరాడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఆయన పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని, రెవెన్యూ శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎండి వకీల్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, టిఎన్జిఓఎస్ నాయకులు యం. డి. మహమ్మద్, రెవెన్యూ శాఖ అధికారులు, జిపిఓ లు కృష్ణ చైతన్య కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## సర్పంచ్ అను నేను....

- 23 గ్రామాలలో పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం.
- నేటి నుండి గ్రామాలలో సర్పంచుల పాలన
- రెండేళ్ల తరువాత గ్రామాలలో సర్పంచులు

మల్లాపూర్ డిసెంబర్ 22,ప్రజాజ్యోతి:
మల్లాపూర్ మండలంలోని 23 గ్రామపంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు,వార్డు సభ్యులు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు.గ్రామానికి అసలైన పాలకుడు ప్రజలే అన్న నినాదం ప్రతి గ్రామంలో ప్రతిధ్వనించింది.రెండేళ్లుగా నిర్ణయాలు తీసుకునే అధికారం అధికారుల చేతుల్లో ఉండటంతో గ్రామాభివృద్ధి నిలిచిపోయిందని ప్రజలు బహిరంగంగానే వ్యాఖ్యానించారు.అలాంటి పరిస్థితుల్లో ప్రజల





ఓటుతో గెలిచిన పాలకవర్గం బాధ్యతలు చేపట్టడంతో గ్రామపంచాయతీ కార్యాలయాలు రాజకీయ చైతన్యానికి కేంద్రాలుగా మారాయి.గ్రామ ప్రజలు సర్పంచ్‌లను సాలువలతో సత్కరించి,మా నమ్మకాన్ని నిలబెట్టాలి అన్న సందేశాన్ని స్పష్టంగా వినిపించారు.ప్రమాణస్వీకార వేదికపై నూతన సర్పంచ్‌లు రాజకీయంగా స్పష్టమైన ప్రకటనలు చేశారు.గ్రామాల అభివృద్ధే మొదటి లక్ష్యమని సర్పంచులు గళమెత్తారు.సర్పంచ్ పదవి అధికార మత్తుకు కాదు,గ్రామ తొలి పౌరుడిగా ప్రజల తరఫున పోరాడేందుకు ఉపయోగిస్తామని స్పష్టం చేశారు.అవినీతి,దుర్వినియోగానికి తావివ్వకుండా గ్రామసభలే పాలనకు దిక్సూచి అవుతాయని వెల్లడించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలనతో పాటు సంక్షేమం,అభివృద్ధి రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు.రెండేళ్ల నిరీక్షణ తర్వాత గ్రామాల్లో ప్రజాస్వామ్యం తిరిగి ఊపిరి పీల్చుకుంది.ఈ ప్రమాణస్వీకారోత్సవం ఒక్క కార్యక్రమం కాదు,గ్రామ రాజకీయాల్లో అధికారుల పాలనకు ముగింపు పలికి, ప్రజల పాలనకు మళ్లీ తలుపులు తెరిచిన చారిత్రక ఘట్టంగా నిలిచింది.

## నవ్య బాలికల జూనియర్ కళాశాల లో ఘనంగా నేషనల్ మ్యాథమాటిక్స్ డే వేడుకలు

జగిత్యాల టౌన్,డిసెంబర్ 22,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం లోని నవ్య బాలికల జూనియర్ కళాశాల లో 2025 డిసెంబర్22 సోమవారం రోజున జాతీయ మ్యాథమాటిక్స్ డే సందర్భంగా భారత గణిత శాస్త్రపిత శ్రీనివాస రామానుజం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థినులు గణిత శాస్త్ర ఆచార్యుల చే కేక్ కట్ చేశారు ,విద్యార్థినులకు



నిత్యజీవితంలో గణిత శాస్త్రం ప్రాముఖ్యతను, శ్రీనివాస రామానుజం జీవిత విషయాలను, ఆయన గణిత శాస్త్రం కు చేసిన సేవలను విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ శ్రీపాద నరేష్,ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్, గణిత శాస్త్ర ఆచార్యులు రావులనాగరాజు, బందెల మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యావత్ భారత నారీలకు క్షమాపణ చెప్పాలి

- బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్ డిమాండ్

కోరుట్ల,డిసెంబర్ 22 ప్రజాజ్యోతి
భారతదేశంలో స్త్రీలను గౌరవించే సంస్కృతిని కాలరాసిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని, అలాగే యావత్ భారత నారీ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ వందల సంవత్సరాలుగా భారతదేశంలో స్త్రీలకు గౌరవం ఇచ్చే గొప్ప సంస్కృతి ఉందని, అలాంటి సంస్కృతిని అవమానించే విధంగా బీహార్ ముఖ్యమంత్రి ఉన్నత పదవిలో ఉండి పబ్లిక్ మీటింగ్‌లో చేసిన ప్రవర్తన అత్యంత హేయమైనవని అన్నారు. 'బేటీ బచావో,బేటీ పడావో' అంటూ నినాదాలు ఇచ్చే కేంద్ర ప్రభుత్వం ఆచరణలోవిఫలమవుతోందని విమర్శించారు.అదేవిధంగా బీజేపీకి చెందిన కొంతమంది నాయకులు కూడా స్త్రీలను అవమానించే వ్యాఖ్యలు చర్యలు చేస్తూ సోషల్ మీడియాలో వార్తలుగా వస్తుండటం దురదృష్టకరమని పేర్కొన్నారు. రాజకీయాల్లో



ఉన్నవారు రాజకీయమే చేయాలని స్త్రీల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత వారిపై ఉందని తెలిపారు.భారతదేశం సర్వమతాల సమ్మేళనమని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రతి మతానికి, వారి ఆచారాలకు స్వేచ్ఛను కల్పించిందని గుర్తు చేశారు. రాజస్థానీ రాజపుత్ స్త్రీల ఆచారాలు, ముస్లిం స్త్రీల హిజాబ్, నఖాబ్ వంటి సంప్రదాయాలను గౌరవించాల్సిన అవసరం ఉందని అన్నారు.అలాంటి దేశంలో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న నితీష్ కుమార్ పబ్లిక్ సదస్సులో హిజాబ్ వేసుకున్న డాక్టర్ పై నితీష్ కుమార్ చేసిన ప్రవర్తన యావత్ భారత నారీ సమాజానికి మాత్రమే కాకుండా సర్వ మానవజాతికే సిగ్గుచేటని తిరుపతి నాయక్ తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని నితీష్ కుమార్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని, అలాగే భారతదేశంలోని స్త్రీలందరికీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్ డిమాండ్ చేశారు.

# సీపీఆర్ చేసి వృద్ధుడి ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ హెూం గార్డ్ అభినందించి రివార్డ్ అందజేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల క్రైమ్, డిసెంబర్ 22,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం లోని కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి స్పృహ కోల్పోగా, అతనికి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ హెూం గార్డ్ చంద్రశేఖర్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ శాలువతో సన్మానించి రివార్డును అందజేశారు. వివరాల్లోకి వెళ్తే జగిత్యాల కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద ఆగి ఉన్న ఆటో వద్ద నిలబడి ఉన్న రఫీ వయస్సు 60 సంవత్సరాలు గల వృద్ధుడిని ఒక ద్విచక్రవాహనం వచ్చి ఢీకొట్టడం జరిగింది.ఈ ప్రమాదం జరిగిన వెంటనే రఫీ స్పృహ కోల్పోయాడు. కాగా, అక్కడే డ్యూటీలో ఉన్న ట్రాఫిక్ హెూమ్ గార్డ్ చంద్రశేఖర్ గమనించి రఫీకి సీపీఆర్ చేసి ప్రాణాలను కాపాడారు. అనంతరం రఫీ యొక్క కుటుంబ సభ్యులకు సమాచారం అందించి అతడిని అంబులెన్స్ లో ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించడం జరిగింది.జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిపిఆర్,ప్రథమ చికిత్సలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం ద్వారా నేర్చుకున్న విషయాలు పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, ఒక మనిషి ప్రాణాన్ని కాపాడడం ద్వారా ఇలాంటి కార్యక్రమాలు ఆవశ్యకతను మరింత తెలియజేస్తున్నాయని ఎస్పి అన్నారు.



సిపిఆర్ ద్వారా ప్రాణాలు కాపాడిన హెూం గార్డ్ చంద్రశేఖర్ ను జిల్లా ఎస్పీ శాలువతో సన్మానించి రివార్డును అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

# కొండపాకలో నూతన పాలకవర్గం ఘన ప్రమాణ స్వీకారం

వీణవంక, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):
వీణవంక మండలం కొండపాక గ్రామంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించింది. గ్రామ సర్పంచ్‌గా దాట్ల వీరస్వామి, ఉపసర్పంచ్‌గా పురేళ్ల కుమార్‌తో పాటు 10 మంది వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సవ వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది.
ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలకవర్గానికి హర్షం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా బాధ్యతలు చేపట్టిన నూతన పాలకవర్గానికి గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా సర్పంచ్ దాట్ల వీరస్వామి మాట్లాడుతూ, ప్రజల విశ్వాసంతో తమకు లభించిన ఈ బాధ్యతను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని కొండపాక గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. పారదర్శక పాలన, ప్రజల సమస్యలకు ప్రాధాన్యత, మౌలిక వసతుల అభివృద్ధే తమ పాలన లక్ష్యమని



పేర్కొన్నారు.అలాగే ఉపసర్పంచ్ పురేళ్ల కుమార్ మాట్లాడుతూ, సర్పంచ్‌తో కలిసి వార్డు సభ్యుల సహకారంతో గ్రామ అభివృద్ధికి ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు. గ్రామ సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కారాలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నూతన పాలకవర్గానికి తమ మద్దతు ప్రకటించారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, ప్రజలు నూతన పాలకవర్గంపై భారీ ఆశలు పెట్టుకున్నట్లు స్పష్టంగా కనిపించింది.



## గీతా విద్యాలయంలో జాతీయ గణిత దినోత్సవం

చొప్పదండి, డిసెంబర్ 22(ప్రజా జ్యోతి):
చొప్పదండిలోని గీతా విద్యాలయంలో సోమవారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు వివిధ రకాల మోడల్స్ తో గణిత సంబంధిత చార్ట్ లతో పాఠశాలకు వచ్చి తోటి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆర్. లింగారావు మాట్లాడుతూ విద్యార్థులు గణితంలో మెలకువలు నేర్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా జక్కుల అనిల్ కుమార్

చొప్పదండి, డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం ఆర్నకొండ ఉపసర్పంచ్ జక్కుల అనిల్ కుమార్ మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైనారు. మండల కేంద్రంలో జరిగిన ఉపసర్పంచ్ ల సమావేశంలో మెజారిటీ సభ్యులు జక్కుల అనిల్ కుమార్ ను అధ్యక్షుడిగా ఎన్నుకోగా, ఆయన ఉపసర్పంచ్ ల సమస్యల పట్ల నిత్యం పోరాటం చేస్తానని అందరినీ కలుపుకుని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.



## రాచర్ల తిమ్మాపూర్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

### స్పెషల్ ఆఫీసర్ కృష్ణ హరి

. ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 22( ప్రజా జ్యోతి )
ఎల్లారెడ్డిపేట మండల లోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామపంచాయతీ స్థానిక సంస్థల్లో సర్పంచ్ గా ఎన్నికైన అందే సుభాష్ ఉప సర్పంచ్ గా జజ్జరి దేవేందర్ వార్డ్ సభ్యులుగా ప్రశాంత్, వినోద, కొలకాని నరసవ్వ ,ప్రశాంత్ కన్నబోయినిప్రకాష్ ,అబ్బేని గోపాల్, సునంద కొలకాని రాజేశ్వరి, పాలకవర్గం కి ప్రమాణ స్వీకారం చేయించినట్లుగా కృష్ణ హరి స్పెషల్ ఆఫీసర్ గ్రామ కార్యదర్శి సంతోష్ రెడ్డి పాల్గొన్నారు



## గ్రామపంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకరోత్సవం

కొనరావుపేట: డిసెంబర్.22(ప్రజా జ్యోతి)
గ్రామ పంచాయతీలకు ఇటీవల ఎన్నికైన నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకరోత్సవం సోమవారం కొనరావుపేట మండలం పల్లిమక్త లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు నూతనంగా ఎన్నికైన సర్పంచు జిన్నా అనూష అనిల్





కుమార్ ఉపసర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్ వార్డు సభ్యులు తో ప్రమాణ స్వీకరోత్సవం చేయించగా, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పాలనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీరు, వీధి దీపాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతన సర్పంచులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.

## పారమిత విద్యా సంస్థలలో ఘనంగా గణిత భాషా దినోత్సవ వేడుకలు


కరీంనగర్ టౌన్, డిసెంబర్ 22( ప్రజాజ్యోతి)
స్థానిక నరరంలోని పారమిత విద్యాసంస్థలలో ప్రఖ్యాత భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని గణిత భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా




నిర్వహించారు. గణిత భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని పారమిత పాఠశాల విద్యార్థులు గణిత భాషకు సంబంధించిన సుమారు 200 కు పైగా ప్రాజెక్టులను స్టాల్ల రూపంలో ఏర్పాటు చేసి గణితం పై పిల్లలకు ఉన్న మక్కువను చాటారు. విద్యార్థులు చేసిన వివిధ ప్రాజెక్టులు అందరిని ఆలోచింప జేశాయి. ఈ ప్రదర్శన ద్వారా మన దైనందిన జీవితంలో గణితం యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులు చాలా చక్కగా వివరించారు. అంతే కాకుండా గణిత శాస్త్ర ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు నృత్యరూపకంగా ప్రదర్శించిన వివిధ గణిత ఆకృతులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల అధినేత ఇనుగంటి ప్రసాదరావు విద్యార్థిని విద్యార్థులకు, గణిత ప్రేమికులకు శ్రేయోభిలాషులకు గణిత భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు , ప్రధానోపాధ్యాయులు, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాతవాహనలో గణిత శాస్త్ర దినోత్సవంలి

కరీంనగర్ టౌన్, డిసెంబర్ 22( ప్రజాజ్యోతి)
శాతవాహన విశ్వవిద్యాలయం, సైన్స్ కళాశాలలోని మ్యాథమెటిక్స్ విభాగంలో జాతీయ గణిత దినోత్సవాన్ని విభాగ అధిపతి డాక్టర్ కే



ప్రసాద్ అధ్యక్షతన నిర్వహిస్తూ విద్యార్థులు గణితం పట్ల అవగాహన పెంచాకోవాలని, శ్రీనివాస రామానుజన్ గణిత శాస్రానికి చేసిన కృషిని కొనియాడారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రమాకాంత్ మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే రాయల్ సొసైటీ ఆఫ్ మ్యాథమెటిక్స్ లండన్ లో సభ్యుడై, గణిత శాస్త్రంలోని సూక్ష్మమైన, ఇన్ఫినిటీ కి సంబంధించిన సూత్రాలను కనుగొనడంలో రామానుజన్ చేసినటువంటి పరిశోధన ఎంతో అమూల్యమైనదని ఈయన గణితములో చూపిన ప్రతిభ ప్రపంచ ప్రసిద్ధి చెందినదని పేర్కొన్నారు. విద్యార్థులు ఈయనపై పరిశోధనలు చేసి కొత్త ఆవిష్కరణలు నెలకొల్పాలని కోరారు..ఈ కార్యక్రమంలోగణిత అధ్యాపకులు డా.ఏ.రవి కుమార్, జే.పరశు రాం, కే.అనూష, అధ్యాపకులు డా.జోసఫ్ రాజ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదవాడి సొంతింటి కల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే రాగమయి

- ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి డిసెంబర్22(ప్రజా జ్యోతి)** తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తక్కువ కాలంలోనే నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చింది,కాంగ్రెస్ ప్రభుత్వమేనని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం పట్టణంలోని 22వ వార్డు లో మునారి అనిత ఇందిరమ్మ ఇల్లు ఇటీవల మంజూరు అయింది. ఆ ఇంటి నిర్మాణం పూర్తి అవ్వటంతో శాసనసభ్యురాలు గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్క సొంత ఇల్లు సంపాదించుకోవాలంటే కుటుంబానికి చిరకాల కోరిక నెరవేరునట్లేనని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తక్కువకాలంలోనే నిరుపేదల అభివృద్ధి మంచిగా జరుగుతుందని, ఆ దంపతులకు త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నందుకు అభినందనలు తెలియజేశారు. ఆనాడు నిరుపేదలకు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఈనాడు ఇచ్చేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని నిరుపేదల అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రుల ప్రజా పాలన అందిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, చల్లగుండ్ల కృష్ణయ్య,కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, డి ఎన్ చారి, ఇమామ్, మానుకోట ప్రసాద్, అనిల్,దూదిపాళ్ల రాంబాబు, జమలయ్య, రాజు, యూనిస్,కంటే అప్పారావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జనవరి 5 లోపు పర్యాటక ప్రాంతం వివరాలను పంపాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- తెలియని (అన్ సీన్) పర్యాటక ప్రదేశాలను ప్రపంచానికి తెలిపేందుకు ముందుకు రావాలి
- 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ కాంటెస్ట్ గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జనవరి 5 లోపు ఇప్పటివరకు తెలియని (అన్ సీన్) పర్యాటక ప్రదేశాలను ప్రపంచానికి తెలిసేలా పర్యాటక ప్రాంతాల వివరాలను పంపాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో సోమవారం జిల్లా కలెక్టర్ 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ కాంటెస్ట్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న ప్రకృతి అందాలకు, మంచి లోకేషన్స్ కు పర్యాటకంగా గుర్తింపు, ఆదరణ తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వం 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ కాంటెస్ట్ ప్రవేశ పెట్టిందని అన్నారు.ఖమ్మం జిల్లా ప్రజలందరూ ఈ కాంటెస్ట్ లో పాల్గొనాలని, తెలియని ప్రదేశాలను ప్రపంచానికి తెలిపేందుకు ముందుకు రావాలని అన్నారు. నేచర్, వైల్డ్ లైఫ్ హెరిటేజ్ , వాటర్ బాడీస్, రిసార్ట్స్, స్పిరుచువల్, అడ్వెంచర్, ఆర్ట్ అండ్ కల్చర్ వంటి థీమ్ లలో ఉన్న ప్రదేశాల వివరాలు పంపాలని అన్నారు.ప్రతి ప్రదేశం యొక్క 3 ఫోటోలు, 60 సెకండ్లకు సంబంధించిన వీడియో, 100 పదాలతో ఆ ప్రాంతం యొక్క వివరాలను జనవరి 5 లోగా https://FORMS.GLE/VVJB7NZWBUZ7WW.JY6 నందు పంపాలని, సంక్రాంతి సందర్భంగా విజేతలను ప్రకటించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కాంటెస్ట్ లో మొదటి బహుమతి 50 వేల రూపాయలు, రెండో బహుమతి 30 వేల రూపాయలు, మూడవ బహుమతి 20 వేల రూపాయలు ఉంటుందని, 10 మందికి కాంప్లిమెంటరీ బహుమతుల క్రింద హరిత హోటల్స్ లో 2 రోజులు, ఒక రాత్రి స్టే లభిస్తుందని, 100వీకెండవండర్స్ కాప్చరతేన్సిన్, హరిత హోటేల్సాలంగాణాటూరిజం హ్యాష్ ట్యాగులను వినియోగించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పాలకవర్గం ప్రమాణస్వీకారం: గ్రామ అభివృద్ధికి హామీ

సర్పంచ్ భూక్యా రమణ






**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** రఘునాథపాలెం మండలం వి ఆర్ బంజారా గ్రామపంచాయతీలో కొత్త పాలకవర్గం ప్రమాణస్వీకారం సోమవారం గ్రామ సెక్రెటరీ ఆధ్వర్యంలో నూతన సర్పంచి భూక్య రమణ , ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ప్రమాణస్వీకారం చేయించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తమ ప్రజాప్రతినిధులను స్థానికులు గ్రామస్తులు పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామం అభివృద్ధి గురించి ఉద్దేశించి సర్పంచ్ రమణ మాట్లాడుతూ.తమపై ఎంతో నమ్మకంతో గెలుపుకి కృషిచేసిన గ్రామ పంచాయతీ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు మా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను గుర్తించి మెరుగైన పాలన అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గేట్ కారేపల్లిలో ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం



**కారేపల్లి, డిసెంబర్ 22, ప్రజా జ్యోతి** సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నిక కాబడిన గ్రామపంచాయతీ పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఎంపీవో ఎం. రవీంద్రప్రసాద్ సమక్షంలో గేటుగారేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కే. అనుష నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్ పూసం ఎల్లయ్య, ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసరావు, వార్డు సభ్యులు సపావతు నాగమ్మ ,సాయిని ఉమా రాణి, మూడు శ్రీనివాస్, బానోతు కల్పన, భూక్యా రమేష్, కుసుమ నాగరాజు లతో ప్రమాణ స్వీకారం చేయించారు. వార్డు సభ్యురాలు జక్కుల కావ్య అనారోగ్యంతో అందుబాటులో లేకపోవడం వల్ల ఆమె ప్రమాణ స్వీకారం చేయలేకపోయారు. అనంతరం డిఎల్పో మాట్లాడుతూ నూతన పాలకవర్గం గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలి, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి, గ్రామ పెద్దల, గ్రామస్తుల సూచన సలహాల ప్రకారము గ్రామ అభివృద్ధిలో పాల్పంచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ దుగ్గిన్నెని శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య, సాయిని తిరుపతయ్య,చెరుకూరి వెంకటేశ్వర్లు, గుడిపూడి నరసయ్య, జక్కుల కుమారు, చెరుకూరి నరసయ్య, గ్రామస్తులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ విపత్తు నిర్వహణ

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ ఆధ్వర్యంలో హోమ్ అఫైర్స్ మంత్రిత్వశాఖ సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు వరదలు,పారిశ్రామిక ప్రమాదాల విపత్తులపై స్థానిక రాంలీలా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో నిర్వహించిన మాక్ ఎక్సర్సైజ్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.డి.రామారావు పాల్గొని వైద్య ఆరోగ్యశాఖ పక్షాన విపత్తుల నిర్వహణ గురించి వివరించారు.పునరావాస కేంద్రంలో బాధితుల కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక వసతి సదుపాయాలు, వైద్య సేవలు, త్రాగునీటి సరఫరా, పారిశుధ్య ఏర్పాట్లు, అత్యవసర ఔషధాల నిల్వలు, ప్రథమ చికిత్స ఏర్పాట్లను డీ.ఎం.హెచ్.ఓ పరిశీలించారు. వరదల వంటి విపత్తుల సమయంలో ప్రజలకు సురక్షిత ఆశ్రయం, తక్షణ వైద్య సహాయం అందేలా ముందస్తు సన్నద్ధత ఎంతో అవసరమని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా విపత్తు పరిస్థితుల్లో సమర్థవంతమైన స్పందన ఉండాలని, ప్రజల ప్రాణ రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు తెలిపారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా.వేణు మాధవ రావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్యశ్రీ, సీ.హెచ్.వో.రాజేశ్వరి, హెచ్.ఈ.వో.వెంకట్ రెడ్డి, బద్రు, హెల్త్ సూపర్వైజర్ జయపాల్, ఏ.ఎన్.ఎం.లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప సర్పంచిగా ఉండేటి చెన్నయ్య



**టేకులపల్లి,డిసెంబర్22,ప్రజాజ్యోతి:** మండలంలోని సులానగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 4వ వార్డ్ సభ్యులుగా ఎన్నికైన ఉండేటి చెన్నయ్య పంచాయతీ ఉప సర్పంచ్ గా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్నికైన వార్డు సభ్యులు, అందరూ కలిసి సులానగర్ పంచాయతీ పరిధిలో సమావేశమయ్యి కాంగ్రెస్ పార్టీ 4వ వార్డు ఉండేటి చెన్నయ్యని ఉప సర్పంచిగాఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను ఉప సర్పంచ్ చేసినందుకు ధన్యవాదములు తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆశీస్సులతో పంచాయతీని అభివృద్ధి వైపు పయనింప చేస్తానని ఆయన పేర్కొన్నారు. నా తండ్రి స్వర్గీయులు మాజీ ఎంపీటీసీ ఉండేటి ప్రసాద్ పేరును నిలబెడతానని, రాగదేశాలు లేకుండా గ్రామ ప్రజల కోసం కష్టపడి కష్టనష్టాల వెంట ఉంటారని గ్రామస్తులకు మాటిస్తున్నానని ఆయన తెలిపారు.

## సమిష్టి కృషితో గంగారాన్ని అభివృద్ధి చేస్తాం: కాకర్ల రేవతి

- సర్పంచిగా ప్రమాణ స్వీకారం.. పెద్దల సహాయ, సహకారాలతో ముందుకు వెళతాం సర్పంచ్






**సత్తుపల్లి డిసెంబర్22(ప్రజా జ్యోతి)** రెండేళ్ల నిరీక్షణ తర్వాత పంచాయతీ పాలకవర్గాల పండుగ సోమవారం అంగరంగ వైభవంగా సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్ల ప్రమాణస్వీకారాలు కనుల పండుగగా,ఆయా పంచాయతీలలో కొనసాగింది. మండల పరిధిలోని గంగారం గ్రామపంచాయతీ లో ఇటీవల సర్పంచిగా గెలుపొందిన కాకర్ల రేవతి, పంచాయతీ సెక్రెటరీ రవి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేపించారు. ఉదయం 10:30 గంటలకు ప్రమాణ స్వీకారం సర్పంచ్ ఉప సర్పంచ్ బెజవాడ రాధ,వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేపించారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్త పాలకవర్గం మాట్లాడుతూ సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,గంగారం గ్రామ పెద్దలు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు మధుమోహన్ రెడ్డి (మధుబాబు) వారి సలహాలు, సూచనలతో పాలకు వర్గం సమిష్టిగా ఒక తాటిపై ఉండి గంగారం గ్రామపంచాయతీ అభివృద్ధిలో ముందు ఉంచుతామని అన్నారు. మొదటిగా పంచాయతీని పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తామని, మమ్మల్ని నమ్ముకొని ఓటు వేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేసే విధంగా మా పాలన అందిస్తామని తెలియజేశారు. అవినీతికి తావు లేకుండా సమస్యలు లేని గంగారం గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతామని, అభివృద్ధికి గ్రామ పెద్దలు అండదండలు ఉన్నాయని, కచ్చితంగా ఉత్తమ గ్రామ పంచాయతీ తీర్చిదిద్దేందుకు మేమంతా కృషి చేస్తామని తెలియజేశారు. సర్పంచ్ ప్రమాణ స్వీకారం చేయటంతో స్పెషల్ ఆఫీసర్ పాలన ముగిసినది. ఈ కార్యక్రమంలో కావేటి అప్పారావు, మొగిలిచర్ల మోహనా చారి, నరదల నాగేశ్వరరావు, బండారు జగదీష్, పఠాన్ భాష, వాడే మల్లేశ్వరరావు, కొత్తపల్లి నిలవేణి, గంగారం గ్రామస్తులు ఉన్నారు.

## ప్రమాణ స్వీకారం అనంతరం

### ప్రజా సమస్యలపై దుష్టి సారించిన సర్పంచ్ భూరెడ్డి వెంకటరెడ్డి





**అశ్వాపురం, డిసెంబర్ 22, ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామపంచాయతీలో ప్రజల ఆశీస్సులతో సర్పంచ్ గా ఎన్నికై ప్రమాణస్వీకారం చేసిన భూ రెడ్డి స్వాతి వెంకటరెడ్డి. అనంతరం ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుగా నేనుండి వాళ్ళ సమస్యకుపరిష్కారం చూపిస్తానని తెలియజేసారు. ముందుగా రామచంద్రాపురం పంచాయతీ లో రైతులు పడే ఇబ్బందులను గ్రహించి ధాన్యం కొనుగోలు వద్ద సీసీ కెమెరాను రైతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. దీనితో రామచంద్రాపురం పంచాయతీ రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## నూతన గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులకు మాస్టర్ మైండ్ స్కూల్ ఘన సన్మానం



**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించి సోమవారం నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచులు,ఉప సర్పంచులకు మాస్టర్ మైండ్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమ్మడి పాండురంగాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీర రుక్మా, ఉప సర్పంచ్ అంకయ్య,తవిశాలగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ జీ రమేష్,ఉప సర్పంచ్ ఎట్టబోయిన రాజశేఖర్, ఇల్లందులపాడు తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ తేజ లక్ష్మీ, సూరారం గ్రామ పంచాయతీ సర్పంచ్ సోడియం మహేశ్వరి,ఉప సర్పంచ్ కోరాకుల సరిత లను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సన్మాన కార్యక్రమంలో మాస్టర్ మైండ్ స్కూల్ టీచర్లు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ప్రిన్సిపాల్ జీ రాజు సారథ్యంలో సజావుగా సాగింది.అలాగే గ్రామ పెద్దలు కోరాకుల వెంకన్న,గడ్డం వెంకట్రావు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మాస్టర్ మైండ్ స్కూల్ యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ,నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపింది.

## టీఎస్‌యూటీయఫ్ విస్తృత సమావేశాల గోడ పత్రిక ఆవిష్కరణ

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 22(ప్రజాజ్యోతి)** డిసెంబర్ 28, 29 తేదీలలో జనగామ పట్టణంలో ఘనంగా జరుగనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్యోపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర విస్తృత కమిటీ సమావేశాల గోడ పత్రికలను ప జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ గోడపత్రికను తోటమల్ల రమ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్ విజయకుమార్ మాట్లాడుతూ ఈనెల 28 29 తేదీలలో జనగామలో జరిగే రాష్ట్ర విద్యా సదస్సులను విజయవంతం చేయాలని కోరడం జరిగింది, ఈ మహాసభలలో ఆమోదయోగ్యమైన పిఆర్సి, ఐదు పెండింగ్ డిఏలు, సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు, సిపిఎస్ రద్దు, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, జాతీయ విద్యా విధానం 2020 సవరించడం తదితర విద్యారంగ సమస్యల పైన చర్చించడం జరుగుతుందని భవిష్యత్ కార్యాచరణ, తీర్మానాలు ఆమోదం ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో భద్రాచలం మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి పి.ఎస్.వి. ప్రసాద్ బాబు , ఉపాధ్యక్షురాలు పుష్పలత గారు, పూర చంద్రరావు గ సాంస్కృతిక కార్యదర్శి పూసం భారతి గ , సీనియర్ కార్యకర్తలు నాగ సువర్చల, మమత, సరిత, విజయలక్ష్మి, సుజాత,రోజా రాణి, అమీనాభి,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రెండు వారాలు పోరాడి ప్రాణం నిలిపిన ప్రభుత్వ వైద్యులు

గొంతు కోసుకున్న వ్యక్తికి పునర్జన్మ ఇచ్చిన భద్రాద్రి ప్రభుత్వ ఆసుపత్రి వైద్య బృందం








**భద్రాచలం ,డిసెంబర్ 22,ప్రజాజ్యోతి :** రెండు వారాలపాటు నిరంతరంగా శ్రమించి, గొంతు పూర్తిగా తెగిన స్థితిలో ఉన్న వ్యక్తికి పునర్జన్మ ప్రసాదించిన భద్రాద్రి ప్రభుత్వ వైద్యులు నిజంగా దేవుళ్లతో సమానమని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ప్రశంసించారు. ఇంతటి క్లిష్టమైన శస్త్రచికిత్సను సాహసోపేతంగా నిర్వహించిన వైద్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.రెండు వారాల క్రితం కొత్తగూడెం బస్టాండ్ సమీపంలో నూడిల్స్ బండి నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న పశ్చిమ బెంగాల్‌కు చెందిన బిశాల్ తమంగ్ వ్యక్తిగత కారణాల నేపథ్యంలో గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. తీవ్రంగా గాయపడిన అతడిని తొలుత వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించారు. అయితే, మార్గమధ్యలో పరిస్థితి విషమంగా మారడంతో కుటుంబ సభ్యులు సమాచారం అందించగా, స్వతహాగా గొంతు శస్త్రచికిత్స నిపుణుడైన డా. రవి బాబు వెంటనే స్పందించారు.సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో జరగాల్సిన శస్త్రచికిత్సను, గోల్డెన్ అవర్‌లోనే పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో డా. రవి బాబు నేతృత్వంలో వైద్య బృందం రెండు గంటల పాటు శ్రమించి విజయవంతంగా నిర్వహించింది. అనంతరం రోగిని మెరుగైన చికిత్స కోసం భద్రాచలం ఐసీయూకు తరలించారు. అక్కడి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది రెండు వారాలపాటు కంటికి రెప్పలా కాపాడుతూ చికిత్స అందించడంతో రోగి పూర్తిగా కోలుకుని శుక్రవారం డిశ్చార్జ్ అయ్యాడు.ఈ సందర్భంగా భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ,"సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో జరగాల్సిన క్లిష్టమైన ఆపరేషన్‌ను కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ధైర్యంగా చేసి ఒక ప్రాణాన్ని నిలిపిన డా. రవి బాబు, పాల్వంచ ఆసుపత్రి బృందం అభినందనీయం. అలాగే 24 గంటలపాటు సేవలందించిన భద్రాచలం ఐసీయూ సిబ్బంది సేవలు ప్రశంసనీయం. ఇది జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలు ఎంత బలోపేతంగా ఉన్నాయో చూపించే సాక్ష్యం," అని పేర్కొన్నారు. అనంతరం రోగికి పుష్పగుచ్ఛం అందించి, శ్రీరాముడి ఆశీస్సులతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ, "జిల్లా కలెక్టర్ ప్రోత్సాహంతో ప్రభుత్వ వైద్యులు అద్భుతాలు సృష్టిస్తున్నారు. వైద్యులకు ధైర్యం, స్వేచ్ఛ ఇస్తే ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా సూపర్ స్పెషాలిటీ స్థాయి వైద్యం సాధ్యమవుతుంది. ఇలాంటి ఆపరేషన్ చేయాలంటే నిజంగా గట్స్ ఉండాలి," అని పేర్కొంటూ డా. రవి బాబు సహా వైద్య బృందాన్ని అభినందించారు. ఈ శస్త్రచికిత్సలో కీలకంగా పాల్గొన్న డా. రవి బాబు, డా. రామ్ ప్రసాద్, డా. సోమరాజు దొర, డా. ప్రసాద్, డా. రామకృష , డా. మల్లేష్, డా. నిఖిత, డా. కౌండిన్య, డా. తేజస్వి తదితర వైద్యులు, నర్సింగ్ సిబ్బందిని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, జిల్లా ప్రముఖులు, ప్రజలు అభినందించారు. తన ప్రాణాలను కాపాడి పునర్జన్మ ఇచ్చిన వైద్యులను బిశాల్ తమంగ్ శాలువాతో సత్కరించగా, ఆయన భార్య చెమర్చిన కళ్లతో వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటనతో భద్రాద్రి జిల్లా ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## పవన్, ఎన్టీఆర్‌ల పిటిషన్లపై విచారణ

### ఫోటోల మార్ఫింగ్‌పై ఢిల్లీ కోర్టు ఆదేశం

న్యూఢిల్లీ,డిసెంబరు 22(ప్రజాజ్యోతి): ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రముఖ సినీనటుడు జూనియర్ ఎన్టీఆర్ దాఖలు చేసిన వ్యక్తిత్వ హక్కుల పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టుసోమవారం విచారణ చేపట్టింది. జస్టిస్ మన్మీత్ ప్రీతం సింగ్ అరోరా ధర్మాసనం ఈ వ్యవహారాన్ని పరిశీలించింది. సామాజిక మాధ్యమాల్లో తమ ఫొటోలు, వీడియోలను అనుమతి లేకుండా వాణిజ్య అవసరాలకు వినియోగించడం, తప్పుడు ప్రచారం చేయడం వల్ల తమ వ్యక్తిత్వ హక్కులకు భంగం వాటిల్లుతోందని ఎన్టీఆర్, పవన్ కల్యాణ్ పిటిషన్లలో పేర్కొన్నారు. వీరిద్దరి తరఫున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ వాదనలు వినిపించారు. మార్ఫింగ్ ఫొటోలు, అవమానకర పోస్టులు విస్తృతంగా ప్రచారంలో ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. కేసుల్లో ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, గూగుల్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఇప్పటికే కొన్ని లింకులను తొలగించినట్లు ప్రతివాదులు కోర్టుకు వివరించారు. అయితే తొలగించిన లింకులపై ఆదేశాలు జారీ చేయడానికి ముందు సంబంధిత ఖాతాదారులకు వాదనలు వినిపించే అవకాశం ఇవ్వాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. లింకులు అభిమానుల ఖాతాల నుంచి వచ్చినవని ఇన్‌స్టాగ్రామ్ నిరాకరణతో స్పష్టంగా పేర్కొనాలని హైకోర్టు సూచించింది. గూగుల్ తమ వినియోగదారులకు ఈ విషయాన్ని తెలియజేయాలని లేదా ఖాతాలను నిలిపివేయాలని ఆదేశించింది. సంబంధిత లాగిన్ వివరాలను మూడు వారాల్లో అందించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశిస్తూ తదుపరి విచారణను మే 12వ తేదీకి వాయిదా వేసింది.

## ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

### హకీంపేటలో ఘనంగా వీడ్కోలు

హైదరాబాద్,డిసెంబరు 22(ప్రజాజ్యోతి): భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ శీతాకాల పర్యటన ముగిసింది.. హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడ్కోలు పలికారు. రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన వారిలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు ఉన్నారు. దాదాపు ఆరు రోజులపాటు ముర్ము



హైదరాబాద్‌లో బస చేశారు. ఈ నెల 17న హైదరాబాద్ చేరుకున్న ఆమె.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 19న రామోజీఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. 21న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ నిర్వహించారు. ఆరు రోజుల శీతాకాల విడిది ముగించుకున్న రాష్ట్రపతి..ప్రత్యేక విమానంలో ఢిల్లీ పయనమయ్యారు. ఆమెకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర కిషన్‌రెడ్డి తదితరులు వీడ్కోలు పలికారు.

## జనవరి13 నుంచి కైట్ ఫెస్టివల్

### ఫెస్టివల్ ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష

### పునరుద్ధరించిన చెరువుల వద్ద ఉత్సవాలకు సూచన

హైదరాబాద్,డిసెంబర్ 22(ప్రజాజ్యోతి): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో వచ్చే నెల 13వ తేదీ నుంచి కైట్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. దీని ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ వాతావరణానికి తగిన విధంగా హైదరాబాద్ నగరపు సాంస్కృతిక వైభవం ప్రతిబింబించేలా కైట్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కైట్ ఫెస్టివల్ కు ప్రత్యేక గుర్తింపు, విస్తృత ప్రచారం కల్పించేలా సరైన పేరు, ప్రత్యేక బ్రాండింగ్, ఆకర్షణీయమైన లోగోను రూపొందించాలని సంబంధిత శాఖలను ఆయన ఆదేశించారు. హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువుల వద్ద ఈ కైట్ ఫెస్టివల్ ను నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షను సిఎస్ తెలిపారు. దీని ద్వారా నగరంలోని నీటి వనరుల పునరుద్ధరణలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యమని ఆయన అన్నారు. గుర్తించిన ప్రదేశాల్లో కైట్ ఫెస్టివల్ కు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించి సమన్వయం చేయడానికి జిహెచ్ఎంసి హెచ్ఎండిఎ , హైడ్రా తరఫున ఒక్కొక్క ప్రత్యేక అధికారిని నియమించాలని ఆయన ఆదేశించారు. జనవరి మొదటి వారం నుంచి మంత్రులు పునరుద్ధరించబడిన చెరువులను సందర్శించి ఏర్పాట్లను సమీక్షిస్తారని ఆయన తెలిపారు. మావేశంలో హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ నగరవ్యాప్తంగా హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువులపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. నీటి నిల్వ సామర్థ్యం పెంపు, పర్యావరణ స్థిరత్వం , ప్రజాప్రయోజనాల కోసం చేపట్టిన పునరుద్ధరణ పనులను వివరించారు.

## గోవా పంచాయితీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం

### ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ప్రధాని మోడీ

పనాజి,డిసెంబరు 22(ప్రజాజ్యోతి): గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఘన విజయం సాధించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. సుపరిపాలన, ప్రగతిశీల రాజకీయాలకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఇదని ప్రశంసించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. 'సుపరిపాలనకు గోవా ప్రజలు అండగా నిలిచారు. ప్రగతిశీలక రాజకీయాలకు పట్టం కట్టారు. జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ-ఎంజీపీ (ఎన్డీయే) కుటుంబానికి బలమైన మద్దతు ఇచ్చిన నా సోదరులకు, సోదరీమణులకు కృతజ్ఞతలు' అని అన్నారు. గోవా అభివృద్ధి దిశగా ఎన్డీయే చేస్తున్న ప్రయత్నాలకు ప్రజాతీర్పు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం పునరకింతమవుతుందని పేర్కొన్నారు. ఇంతటి ఘనవిజయానికి కారణమైన కార్యకర్తలను ప్రధాని అభినందించారు. జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీపై నమ్మకం ఉంచి ఘన విజయం అందించిన ఓటర్లకు ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ-ఎంజీపీ కూటమి నుంచి గెలుపొందిన అభ్యర్థులను అభినందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వంపై ప్రజలు నిర్ణయాత్మక తీర్పునిచ్చారని అన్నారు. 'గోవాలో బీజేపీ నెంబర్ 1. ఇంతటి ఘనవిజయంతో బీజేపీని ఆశీర్వదించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో సీఎం పేర్కొన్నారు. గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల ఫలితాలు సోమవారంనాడు వెలువడ్డాయి. మొత్తం 50 సీట్లలో 30 సీట్లు బీజేపీ గెలుచుకుని ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. కాంగ్రెస్ పార్టీ 8 సీట్లు, స్వతంత్ర అభ్యర్థులు 5 సీట్లు గెలుచుకున్నారు. మహారాష్ట్ర గోమంతక్ పార్టీ (ఎండీపీ) రెండు స్థానాల్లో గెలుపొందగా, గోవా ఫార్వార్డ్ పార్టీ (జీఎఫ్‌పీ), ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), రివల్యూషనరీ గోన్స్ పార్టీ (ఆర్‌జీపీ) ఒక్కో సీటు చెప్పున గెలుచుకున్నాయి. బీజేపీ ఈ ఎన్నికల్లో ఎంజీపీతో కలిసి పోటీ చేయగా, జీఎఫ్‌పీ పొత్తుతో కాంగ్రెస్ పోటీ చేసింది. 2027లో గోవా అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, 2012 నుంచి రాష్ట్రంలో బీజేపీ అధికారంలో ఉంది.

# వీసా ప్రక్రియ విశ్వసనీయత పెంచే యత్నం




మొదటిపేజీ తరువాయి..

యథావిధిగా స్వీకరిస్తూ ప్రాసెస్ చేస్తున్నాయి. అయితే ఆన్‌లైన్ సమీక్ష విస్తరణ కారణంగా అదనపు ప్రాసెసింగ్ సమయం పట్టే అవకాశం ఉందని దరఖాస్తుదారులకు ముందుగానే సూచించారు. వీసా వ్యవస్థలో మోసాలు, నకిలీ ఉద్యోగ ఆఫర్లు, తప్పుదారి పట్టించే సమాచారం వంటి అంశాలపై అమెరికా గత కొంతకాలంగా కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియా, ఆన్‌లైన్ కార్యకలాపాల సమీక్షను స్టాండర్డ్ వీసా స్క్రీనింగ్‌లో భాగంగా చేర్చింది. ఇది ఏ ఒక్క దేశం లేదా సమూహాన్ని లక్ష్యంగా చేసుకున్న చర్య కాదని అమెరికా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం అనంతరం అమెరికాలో ఉద్యోగం కోరుకునే పలువురు దరఖాస్తుదారులు గోప్యతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో తమ ప్రొఫైల్స్ పబ్లిక్‌గా ఉంచడం వల్ల వ్యక్తిగత సమాచారం డేటా బ్రోకర్ల చేతుల్లోకి వెళ్లి కాపీ లేదా అమ్మకం జరిగే ప్రమాదం ఉందని కొందరు అభిప్రాయపడ్డారు. కొంతమంది దరఖాస్తుదారులు ప్రభుత్వమే అధికారిక అకౌంట్ల నుంచి రిక్వెస్ట్ పంపడం, లేదా వీసా ఇంటర్వ్యూ సమయంలో మొబైల్ ద్వారా ప్రొ÷ల్ చూపించే అవకాశం ఇవ్వాలని సూచించారు. అయితే ఈ అభ్యంతరాలపై ఇప్పటివరకు అమెరికా అధికారులు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేయలేదు. అమెరికా అధికారుల ప్రకారం ఆన్‌లైన్ ప్రెజెన్స్ సమీక్ష ప్రపంచవ్యాప్తంగా అన్ని వీసా దరఖాస్తుదారులకు సమానంగా వర్తిస్తుంది. వీసా పక్రియ యొక్క విశ్వసనీయతను కాపాడటమే దీని ప్రధాన ఉద్దేశమని వారు స్పష్టం చేశారు.

# తెలంగాణ పంచాయితీలు దేశానికి ఆదర్శం

మొదటిపేజీ తరువాయి..

గ్రామాల్లో మొదటి పది తెలంగాణ గ్రామాలే ఉన్నాయని.. మొదటి 20 గ్రామాల వారీగా చూసిన 19 స్థానాలను తెలంగాణ గ్రామాలే కైవసం చేసుకున్నాయని పేర్కొన్నారు. అంతటి ఘన చరిత్ర కేసీఆర్ పాలనకే



సాధ్యమైందని పేర్కొన్నారు. ప్లలె ప్రకృతి వనాలతో పచ్చదనం పెంచుకున్నామని.. వాటి సంరక్షణకై ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేసుకున్నామని జగదీశ్ రెడ్డి తెలిపారు. మిషన్ భగీరథ ట్యాంకుల ద్వారా మంచినీటి సమస్య తీర్చామని, గ్రామానికో ట్రాక్టర్, వైకుంఠధామాలు, రోడ్లు ఇలా గ్రామానికి కావలసిన సౌకర్యాలు అన్ని పూర్తి చేసుకున్నామని పేర్కొన్నారు. ఇన్ని సౌకర్యాలు ఉన్న గ్రామాలు దేశంలోనే మరెక్కడా లేవని.. అందుకే మన తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలిచాయని స్పష్టం చేశారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు తప్ప.. గ్రామాలను ఐక్యతతో అభివృద్ధి చేసుకుందామని జగదీశ్ రెడ్డి సూచించారు. ఇదే కేసీఆర్ నేర్పిన అభివృద్ధి మంత్రం.. ఈ మార్గంలోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. అంతా ఐక్యతతో కలిసి గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడపాలని పిలుపునిచ్చారు

# జిహెచ్ఎంసి వన్‌టైమ్ సెటిల్‌మెంట్

### ఆస్తిపన్ను చెల్లింపులో 90శాతం వడ్డీ రాయితీ

హైదరాబాద్,డిసెంబరు 22(ప్రజాజ్యోతి): భాగ్యనగరవాసులకు జీహెచ్ఎంసీ కమిషనర్ తీపి కబురు అందించారు. దీర్ఘకాలంగా ఆస్తి పన్ను బకాయిలు ఉన్న వారికి ఊరటనిస్తూ 'వన్ టైమ్ సెటిల్మెంట్' పథకాన్ని ప్రకటించారు. ఈ స్కీమ్ కింద పాత బకాయిలపై పేరుకుపోయిన వడ్డీలో ఏకంగా 90 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు వెల్లడించారు. చాలా కాలంగా ఆస్తి పన్ను చెల్లించని ఆస్తులపై భారీగా వడ్డీ పేరుకు పోయింది. పన్ను చెల్లింపుదారుల విజ్ఞప్తి మేరకు, 2025?26 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ రాయితీని ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. ఈ పథకం ప్రకారం.. పన్ను చెల్లింపుదారుడు తన అసలు పన్ను మొత్తాన్ని చెల్లిస్తూ, దానిపై ఉన్న వడ్డీలో కేవలం 10 శాతాన్ని మాత్రమే చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన 90 శాతం వడ్డీని కార్పొరేషన్ పూర్తిగా మాఫీ చేస్తుంది. ఈ వన్ టైమ్ సెటిల్మెంట్ స్కీమ్ కేవలం ప్రైవేట్ వ్యక్తులకు మాత్రమే కాకుండా, ప్రభుత్వ ఆస్తులకు కూడా వర్తిస్తుందని కమిషనర్ స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయ పరిధితో పాటు, ఇటీవల గ్రేటర్ హైదరాబాద్‌లో కలిసిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు మరియు గ్రామ పంచాయతీల పరిధిలోని ఆస్తులన్నింటికీ ఈ రాయితీ వర్తిస్తుంది. పన్ను బకాయిలు ఉన్న యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ పథకం ద్వారా అటు ప్రజలకు వడ్డీ భారం తగ్గుతుందని, ఇటు జీహెచ్ఎంసీకి భారీగా ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తున్నారు. ఆన్‌లైన్ ద్వారా లేదా సంబంధిత సర్కిల్ కార్యాలయాల్లో పన్ను చెల్లించి ఈ 90? వడ్డీ మాఫీని పొందవచ్చు.

## విద్యుత్ ఉద్యోగులకు 17.651 శాతం డీఏ

మొదటిపేజీ తరువాయి..

పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది. అంతేకాకుండా విద్యుత్ సంస్థలపై నెలకు 9.39 కోట్ల రూపాయల అదనపు ఆర్థిక భారం పడనుంది.

## నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ సవాల్

మొదటిపేజీ తరువాయి..

తదితరులకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఈడీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసులో ఈడీ దర్యాప్తు పూర్తి చేసిందని, సాక్ష్యాలను సేకరించిందని, కేసులో భాగంగా పలుచోట్ల సోదాలు కూడా జరిపిందని చెప్పారు. ఈడీ ఛార్జిషీటును పరిగణనలోకి తీసుకోకుండా దిగువ కోర్టు తప్పు చేసిందని ఆయన వాదించారు. ఈ కేసుపై తదుపరి విచారణను వచ్చే మార్చి 12వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన చార్జిషీటును పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ కోర్టు గత మంగళవారంనాడు నిరాకరించింది. చార్జిషీటును తిరస్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా కాకుండా, ప్రైవేటు వక్తి సుబ్రమణ్యం స్వామి దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా చార్జిషీటును పరిగణనలోకి తీసుకోలేమని ఢిల్లీ కోర్టు ప్రత్యేక జడ్జి విశాల్ గాగ్నే తప్పుపట్టారు. చట్టం ప్రకారం దీన్ని విచారించడం సాధ్యం కాదన్నారు. ఢిల్లీ పోలీసు శాఖకు చెందిన ఆర్థిక నేరాల విభాగం ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని ప్రత్యేక న్యాయమూర్తి గుర్తుచేశారు.

# రేవంత్ రెడ్డికి నీతి, జాతి లేదు

మొదటిపేజీ తరువాయి..

ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అనుభవమంతా దోపిడికి, లూటీకి పనికొస్తుం దంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఆదివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాటలపై రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌లో స్పందించిన తీరును బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తప్పుపట్టారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ ఒక స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ రెడ్డి స్ట్రీట్ రౌడీలా మాట్లాడారని విమర్శించారు. ఓ గల్లీ రౌడీ మాటల్లా, ఓ గూండా మాటల్లా రేవంత్‌రెడ్డి మాటలు ఉన్నాయని విమర్శించారు. తెలంగాణకు ఒక నొక్కుపడనియ్యను అని కేసీఆర్ చాలా గొప్పగా మాట్లాడారని, ఆ మాటతో సీఎం రేవంత్‌రెడ్డికి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వచ్చిన నొప్పి ఏమిటో అర్థం కావడం లేదని హరీశ్ రావు అన్నారు. తప్పు చేసింద్రు కాబట్టే వాళ్లకు నొప్పి గోసపెడుతున్నరని కేసీఆర్ ప్రశ్నించారు. దానికి మీ సమాధానం ఏదీ అని హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ నగర శ్రేయస్సు కోసం తాము పార్మాసిటీ కోసం కేటాయించిన స్థలంలో ఇప్పుడు ఫ్యూచర్ సిటీ ఎందుకు అంటున్నారని కేసీఆర్ అడిగిన ప్రశ్నకు సీఎం నుంచి సమాధానం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ రాష్ట్ర ప్రయోజనాల గురించి, హైదరాబాద్ శ్రేయస్సు గురించి మాట్లాడితే.. రేవంత్ రెడ్డి అంతా సొల్లు మాట్లాడారని విమర్శించారు. 'కేసీఆర్ హయాంలో ఆర్థిక అరాచకత్వం సాగింది' అన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలపై కూడా మాజీ మంత్రి మండిపడ్డారు. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో నువ్వు ఆహ్వానించిన ప్రముఖులే తెలంగాణ ఆర్థిక ప్రగతిని కొనియాడారని హరీశ్‌రావు గుర్తుచేశారు. బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్, ఆర్బీఐ గవర్నర్ సుబ్బారావు మాట్లాడిన మాటలను రేవంత్ రెడ్డి ఒకసారి



కలుగుతున్నదని వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిన్న ఉత్తరకుమారుడిగా తేలిపోయారని ఎద్దేవా చేశారు. ఆసరా పింఛన్‌లను రూ.4 వేలకు పెంచుతామని ఎందుకు పెంచలేదని కేసీఆర్ ప్రశ్నించారని, దానికి మీరు ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉన్నదని, నిధులు ఎలా సమీకరించాలో, ప్రజలకు ఎలా ఇవ్వాలో బాగా తెలుసని ఎన్నికల ముందు చెప్పింద్రు కదా.. ఇప్పుడు ఏమైంది మీ అనుభవం అని హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మీ అనుభవం అంతా దోపిడీలకు, కమిషన్‌లకు, వాటాలకు, లూటీలకే సరిపోయిందా..? అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ హయాంలో ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేస్తే యూరియా బస్తాలు తెచ్చి ఇంట్లో వేసి వెళ్లేవారని, ఇప్పుడు చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి వచ్చిందని, యాప్‌లు, మ్యాప్‌లతో రైతులను ఎందుకు వీడియో పెట్టుకుని చూడాలని సూచించారు. కొత్త రాష్ట్రమైనా తెలంగాణ అద్భుతమైన ఆర్థిక ప్రగతిని సాధించిందని, మూడు రెట్ల జీఎస్‌డీపీని సాధించిందని, మూడు రెట్ల తలసరి ఆదాయం పెరిగిందని వారు కేసీఆర్ పాలనను మెచ్చుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ఎమ్మెల్యేను కొంటూ రూ.50 లక్షలతో పట్టపగలు దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని అన్నారు. రూ.50 కోట్లకు రేవంత్ పీసీసీ పదవి కొనుక్కున్నాడని కోమటిరెడ్డి వెంకటరెడ్డే చెప్పారని గుర్తుచేశారు. రేవంత్‌కు ఒక స్టాండ్, సిద్ధాంతం, పద్ధతి లేదన్నారు. ధాన్యం, డాక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణను నంబర్ వన్ చేసిందే కేసీఆర్ అని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఇప్పుడైనా ప్రిపేర్ అయ్యి ప్రెస్‌మీట్స్ నిర్వహించాలని ఎద్దేవా చేశారు. నీళ్ళ మంత్రి ఉత్తమ్‌కు సగం సగం నాలెడ్జ్ మాత్రమే ఉందంటూ మాజీ మంత్రి హరీష్ రావు కామెంట్స్ చేశారు.







Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967